త్రాగునీటి, విద్యుత్ సమస్య పరిష్కరించలని కలెక్టర్‌కు ఆదివాసీ గిరిజన సంఘం వినతి



6లో..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 13, మార్చి 2025 | 16 పేజీలు




# కదులుతున్న డొంక..

వరుస వార్త కథనాలతో కదులుతున్న

మొక్కజొన్న విత్తన దందా...

గవర్నర్ ఆదేశాలతో

కలెక్టర్ విచారణ వేగవంతం...

ఆర్గనైజర్లపై చర్యలకు

మంత్రి తుమ్మల ఆదేశాలు...

మొక్కజొన్న విత్తన ఉత్పత్తి దందా పై

రైతు సంఘం చైర్మన్

కోదండ రెడ్డి సీరియస్...

కలెక్టర్ ఎంట్రీతో ఆర్గనైజర్ల

గుండెల్లో గుబులు...

రైతులకు అన్యాయం జరిగితే

ఉద్యమిస్తానన్నా

కొర్స.నరసింహమూర్తి...

శాంపిల్స్ సేకరణకు వ్యవసాయ శాఖ

అధికారులు ఉరుకులు పరుగులు...



2 లో..

ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాతవార్త: మొక్కజొన్న విత్తన దందా పై ప్రభాతవార్త దినపత్రికలో వచ్చిన వార్తా కథనాలకు ప్రభుత్వం స్పందించింది.గవర్నర్ ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రైతు చైర్మన్ కమిషన్ కోదండ రెడ్డి సైతం ఈ విత్తనోత్పత్తి దందాపై కన్నెర చేశారు. అమాయక ఆదివాసీల అమాయకత్వాన్ని అడ్డం పెట్టుకుని, గుట్టు చప్పుడు కాకుండా మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో మొక్కజొన్న విత్తన ఉత్పత్తికి కేంద్రంగా ఎంచుకున్న అంశంపై తక్షణమే విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ములుగు జిల్లా వాజేడు,వెంకటాపురం, కన్నాయిగూడెం, తాడువాయి మండలాలలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా, విత్తనోత్పత్తి చట్టాలకు విరుద్ధంగా సాగుతున్న మొక్కజొన్న విత్తనాత్పత్తి దందాపై క్షేత్రస్థాయిలో కలెక్టర్ విచారణకు ముందుకు కదిలారు.

## ఫారెస్టు అధికారులూ... మీ జాడెక్కడా..?



మొక్కజొన్న పంట ఆడవిపందుల పాలు

ఆడవి పందులు స్వైర విహారం !

ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

**నెల్లికుదురు, మార్చి 12, ప్రభాతవార్త**

రైతున్నలు ఎండనకా,వాననకా కాయకష్టం చేసి పంటలు పండిస్తే తీరా నోటికాడికివచ్చే సరికి ఆఫలితం దక్కుతుందో లేదో తెలియని పరిస్దితి నేడు రైతులను వెంటాడుతున్నాయి.కష్టంతోపాటు ఆర్దికంగా పెట్టుబడిని భరించి తాము పండిస్తున్న పంటలు వరి,మొక్కజొన్నల వంటి నీటి ఆదారిత పంటలైనందున సంమృద్దిగా నీరు దొరుకక పస్తుతం ఎండాకాలం ఐనందున భూగర్భ జలాలు ఇంకిపోవడంతో బావుల్లో, బొర్లలో నీరు తగ్గిపోయి, ఎండిపోతున్న పరిస్దితుల్లో ఎక్కడెక్కడినుండో పైపులు, కాలువల నీటిని తరలిస్తు పంటలను కాపాడుకునే పరిస్దితుల గురించి రైతులు అలోచిస్తున్న తరుణంలో, రైతుల నెత్తిన మరో పిడుగు పడినట్లుగా నేడు ఫారెస్టు అధికారుల అలసత్వం..

2 లో..

## పేదోడి ఫ్రిజ్‌కు పెరుగుతున్న ఆదరణ..



పట్టణంలో జోరుగా మట్టి కుండల అమ్మకాలు..

ఎండలు మండుతుండడంతో ముందుగానే మార్కెట్ లోకి కుండలు..

**పరకాల, ప్రభాత వార్త :**

వేసవి కాలంలో మండే ఎండలకు దాహం తీరాలంటే అంతా ఆశ్రయించేది, చల్లని మంచినీరు. ఇప్పుడు పట్టణంలో కుండలకు బాగా గిరాకీ పెరిగింది. పేదోడి ఫ్రిజ్ గా భావించే కుండలకు భలే డిమాండ్ ఉంది. ఇప్పుడు కుండలకు కూడా కుళాయిలు బిగించి వస్తుండడంతో కూడా వీటిని కొనుగోలు చేసేందుకు, పేద ప్రజలు ఎక్కువగా మక్కువ చూపుతున్నారు. ఈ ఏడాది ముందస్తుగానే ఎండలు మండుతుండడంతో మార్కెట్ లోకి భారీగా కుండలు వస్తున్నాయి. పేదోడి ఫ్రిజ్ గా పేరొందిన ఈ కుండల ధరలు రూపాయలు 100 నుండి 300 రూపాయల వరకు ఉన్నాయి. ఇక ఇప్పుడు వీటికి తోడు కుజాలు చూడచక్కని రూపంలో దర్శనమిస్తున్నాయి. వేసవి తాపంలో పేద ప్రజలందరికీ చల్లని మంచినీటిని అందించే కుండలను పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా, కూరగాయల మార్కెట్ లో జోరుగా విక్రయిస్తున్నారు. రూపాయలు 75 మొదలుకొని 350రూపాయల విలువ గల ఈ కుండలను వివిధ ఆకృతుల్లో తయారు చేసి అమ్ముతున్నారు.

2లో..

# ఫారెస్టు అధికారులూ... మీ జాడెక్కడా..?

మొదటిపేజీ తరువాయి

క్షేత్రస్థాయిలో ఫారెస్టుపై ఫారెస్టు అధికారులకు పట్టులేకుండా పోయి ఫారెస్టులో ఏఏ వన్య ప్రాణులున్నాయి,వాటి పరిస్థితి ఏమిటీ ? అయా వణ్యప్రాణుల వలన ప్రజలకు,రైతుల పంటలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తుతాయి,ఏవిధంగా వన్యప్రాణుల నుండి పంటలను కపాడాలనే అలోచనే సంభందిత అధికారుల వద్ద లేకుండా పోయిందని, తత్పలితంగా అకారణంగా ఆడవిపందుల దాడికి విత్తనాల నుండి మొదలుపెడితే పంటపండి చేతికి వచ్చే వరకు లక్షల్లో ఖర్చుపెడితే తీరా పంటకోసుకునే దశలో ఈలాంటి పంటనష్టాలు జరిగితే రైతుల ఆర్దిక పరిస్దితులు ఏమిటనీ రైతులు వాపోతున్నారు. అడవి పందుల గుంపులు మొక్కజొన్న చేనుకు అలవాటు పడ్డాయి,నేడు ఈ రైతుకు పంటనష్టం జరిగింది,ఇక మా పంటల పరిస్దితి ఏమిటీ ? పందుల గుంపులు ఎప్పుడు పంట చేన్లపై దాడులు చేస్తాయోనని మొక్కజొన్న పంటలు వేసుకున్న రైతులు ఆందోళన వ్యక్తం చేసుకున్న సంఘటన మండలంలోని మేచరాజుపల్లి, శివారు తండాల్లో రైతుల్లో నెలకొన్న పరిస్దితి.వివరాల్లోకి వెళితే మేచరాజుపల్లి గ్రామానికి చెందిన రైతు గుంశావళి 'ప్రభాతవార్త'తో తన ఆవేదన వ్యక్తం చేస్తున్న వైనం.

గ్రామానికి చెందిన రైతు గుంశావళి తన వ్యవసాయ క్షేత్రంలో 4ఎకరాల వరకు మొక్కజొన్న పంటను వేసుకున్నామని, మొక్కజొన్న పంట పూర్తిగా నీటి ఆదారిత పంట ఐనందున నిత్యం తాము పంటకు నీరు కడుతూ పంట చేనులోనే ఉండేవాడిని,రోజువారి మాదిరిగానే మంగళవారం సాయిత్రం వరకు నీరు కట్టి అనంతరం పొద్దువుకే సమయానికి ఇంటికి వచ్చామని తెలిపారు.అతదుపరి బుధవారం ఉదయం తిరిగి పంటకు నీటి పారకం పారగా మిగిలిన చేనుకు నీరు పారిద్దామని వెళ్ళెసరికి రాత్రి సమయంలో అడవిపందులు మొక్కజొన్న చేనుపై పడి సగం మొక్క చేనుపై పడి కంకులను తినడంతోపాటు పంటను తొక్కితొక్కి నెటమట్టం చేశాయని ఆవేదన వ్యక్తం చేశాడు.పంటకు రూ.70వేల వరకు పంటపెట్టుపడి పెట్టానని తీరా నోటికాడికి వచ్చిన పంట 2ఎకరాలకు పైగా పందుల దాడితో ఇలా నష్టం పోయామని, ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

మొక్కజొన్న రైతు గుంశావళి :

ఫారెస్టు అధికారులు ఫారెస్టు జంతువులైన వణ్యప్రాణులపై నిఘా పెట్టాలి.ఏఏ జంతువులు ఫారెస్టులో జీవిస్తున్నాయో గుర్తించి,వాటి నుండి ప్రజలకు గానీ,పంటలకు నష్టం జరుగకుండా చూడాలి.నేడు నాపంటను ఆడివిపందుల దాడి వలన నష్టపోగా పరిసరాల్లోని రైతులందరూ బిక్కుబిక్కుమంటే ఎప్పుడు పందులు వచ్చి తమతమ పంటలను నష్టపరుస్తాయో ఏలా కాపాడుకోవాలని ఆందోళల చెందుతున్నారు. ఇప్పటికైన ఫారెస్టు అధికారులు స్పందించాలి.



# కదులుతున్న డొంక...

మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారము తెలంగాణ విత్తన సర్టిఫికేషన్ ఏజెన్సీ కు సంబంధించినటువంటి జెడిఎ సీడ్స్ జి.లక్ష్మణ్, డిడి హెడ్ క్వార్టర్స్ కే.శంకరయ్య ఏడిఎస్సి బి.సంతోష్, ఏడిఎస్సి పి.వేమా, ఎస్ సి ఓ అపర్ణ, ఎస్ సి ఓ టి వేణుమాధవ్ ఈరోజు మొక్కజొన్న నష్టపోయినటువంటి రైతుల క్షేత్ర పరిశీలన కోసము హైదరాబాద్ నుంచి వాజేడు వెంకటాపురం మండలాలలో పర్యటించారు.కన్నాయిగూడెం,వెంకటాపురం, వాజేడు మండలాల్లో మొక్కజొన్న విత్తనోఉత్పత్తి చేస్తున్నటువంటి రైతుల క్షేత్ర పరిశీలన చేసి వ్యవసాయ శాఖ మంత్రికి నివేదిక సమర్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయశాఖ మంత్రి ఆదేశానుసారము కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి నష్టపోయినటువంటి రైతు సోదరులకు నష్టపరిహారం ఇప్పించి, అదేవిధంగా బీటీ అనే ఆరోపణతో మొక్కజొన్న యొక్క లీఫ్ అనాలసిస్, గింజల పరిశీలనకి నమూనాలు సేకరించి హైదరాబాదులోని ల్యాబ్ కి పంపించడం జరుగుతుందని వివరించారు. ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగా వ్యవసాయ శాఖ మంత్రి ఆదేశానుసారము చర్యలు తీసుకోబడతాయన్నారు.

**ఆర్గనైజర్ల పైన పీడీ యాక్ట్,ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి..**

**ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నరసింహమూర్తి.**

అనువుగా ఉన్న మారుమూల ఏజెన్సీ ప్రాంతాన్ని ప్రయోగశాల గా మార్చుకొని రైతుల చేత బాండ్ మొక్క జొన్న సాగు చేపిస్తున్నారని కొర్స నర్సింహా మూర్తి పేర్కొన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ బుధవారం వాజేడు మండల కేంద్రంలో ని రైతు వేదికలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాజేడు, వెంకటాపురం మండలాల మొక్కజొన్న రైతులు ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సింజెంట, బేయర్, హై టెక్, సీపీ వంటి బాండ్ మొక్కజొన్న పంటలు వేసి తీవ్రంగా నష్టపయామని కలెక్టర్ దివాకర టి ఎస్ కు తెలిపారు. అధిక దిగుబడులు వస్తాయి, దిగుబడి రాకపోతే పంట నష్టం కూడా కంపెనీ నుండి ఇస్తామని ఆర్గనైజర్లు గుడవర్తి నర్సింహా మూర్తి, మన్యం సురేష్, నాగరాజు రైతులకు హామీ ఇచ్చారని అన్నారు. ఇప్పుడు ఆర్గనైజర్లు మాట మార్చుతున్నట్టు కలెక్టర్ ముందు రైతులు తమ ఆవేదన వెళ్ళబుచ్చారు. ఎకరానికి లక్షా ఇరవై వేల రూపాయలు పెట్టుబడి అయిందన్నారు. దిగుబడి మాత్రం ఒక టన్ను, ఒకటిన్నర టన్నులు వచ్చినాయని అన్నారు.ఎకరానికి లక్షా యాభై వేల రూపాయలు నష్టపరిహారం నేరుగా రైతుల ఖాతాలోకి వచ్చేలా చూడాలని నర్సింహా మూర్తి కలెక్టర్ ని కోరినారు. ఆర్గనైజర్ల బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి ఏసిబి విచారణకు ఆదేశిస్తే కోట్ల రూపాయల రైతుల సొమ్ము బయట పడుతుందని తెలిపారు. కంపెనీ మేనేజర్ల తో రైతులను సమావేశ పర్చాలని కు తెలపడం జరిగింది. రైతులను మోసం చేసిన ఆర్గనైజర్ల పైన పీడీ యాక్ట్ తో పాటు, ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు బనాయించాలని కలెక్టర్ ని ఆయన డిమాండ్ చేశారు. ఆర్గనైజర్ల పైన ఇప్పటివరకు కేసులు పెట్టక పోవడం కారణంగా నే విచారణ సజావుగా సాగడం లేదన్నారు. ఆర్గనైజర్ల ఎరువుల దుకాణాల తనిఖీ చేయాలని అధిక ధరలకు పురుగు మందులు విక్రయిస్తున్నారని రైతులు కలెక్టర్ కు వివరించారు. ఆర్గనైజర్లు అప్పులు కట్టాలని తమ పైన వత్తిడి తెస్తూ తమని భయాందోళనకు గురి చేస్తున్నారని రైతులు కలెక్టర్ కు తమ గోడు చెప్పుకున్నారు. రైతుల సమస్యలు విన్న కలెక్టర్ దివాకర టి ఎస్ నష్టపోయిన ప్రతి ఒక్క రైతు కు న్యాయం జరిగేలా చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ప్రతి రూపాయి రైతు ఖాతాకే చేరేలా చేస్తా అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టే వారి పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాయకులు మొడెం నాగరాజు, కుంజ మహేష్, పాయం రాంబాబు, నాగుల ప్రవీణ్, బోడెబోయిన సురేష్ వాజేడు, వెంకటాపురం మొక్కజొన్న రైతులు పాల్గొన్నారు..





# ద్వీచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో యువతికి తీవ్రగాయం

గార్ల, మార్చి12 ప్రభాతవార్త:

ఎదురెదురుగా వస్తున్న రెండు ద్వీచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో యువతి తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం మండంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గార్లవైపుకు వస్తున్న ద్వీచక్ర వాహనం, శేరిపురం గ్రామం వైపు వెళ్తున్న మరో ద్వీచక్రవాహనం మండల పరిధి పూమ్యతండా గ్రామం సమీపంలో ఎదురెదురుగా వస్తు ద్వీచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈప్రమాదంలో శేరిపురం గ్రామానికి చెందిన లావూడ్య కవిత అనే యువతికి తీవ్రంగా గాయమైందని, వైద్యం నిమిత్తం స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సింది.



# పేదోడి ఫ్రిజ్ కు పెరుగుతున్న ఆదరణ..

మొదటిపేజీ తరువాయి

చూడటానికి అందంగా ఉండడమే కాక చల్లని మంచినీటిని అందిస్తుందని పలువురు పేద ప్రజలు పేర్కొంటున్నారు. కొత్తదనంగా ఈ కుండలకు, కూజాలకు కుళాయి (నల్లా) బిగించి ఉండడంతో మరింత అదనపు ఆకర్షణగా కనిపిస్తున్నాయి. కుండలో నేరుగా చేతులు పెట్టకుండ నల్లా బిగించడంతో మంచినీరు వృధా కాకుండా కూడా ఉంటుంది. ఏది ఏమైన పరకాల పట్టణంలో మట్టి కుండలకు భలే గిరాకీ పెరిగింది. వేసవిలో దాహార్తిని తీర్చే ఈ చల్లని ఫ్రిజ్ లకు భలే డిమాండ్ ఉండగా పెద్ద ఎత్తున విక్రయాలు జరుగుతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. కొందరు డబ్బున్న వారు కూడా మట్టి కుండలో నీరు తాగేందుకే మొగ్గు చూపుతుండడంతో కూడా వీటి ధర మరింత పెరిగిందని తెలుస్తుంది..

# డిమార్ట్ లో దొరికిన బంగారు గొలుసును బాధితురాలికి అందించిన సీఐ సత్యనారాయణ రెడ్డి

## కానిస్టేబుల్ లియాకత్ అలీ ని అభినందించిన సిఐ



ప్రభాతవార్త సుబేదారి:

బుధవారం రోజున హనుమకొండ సుబేదారిలోని డి మార్ట్ షాపింగ్ మాల్ లోసంగి.నిచ్చిత భూపాలపల్లి వాస్తవ్యురాలు నిత్యవసర వస్తువులు కొనుగోలు నిమిత్తం తేదీ.10/3/ 2025 రోజున హన్మకొండలోని డి మార్ట్ షాపింగ్ మాల్ కు వెళ్లగా వస్తువులు కొనుగోలు చేస్తుండగా ఆమె మెడలో ఉన్న ఆరు గ్రాముల బంగారు గొలుసు కనిపించలేదు. డి మార్ట్ సిబ్బందిని అడగగా సీసీ కెమెరాలు రికార్డు అవ్వలేదని తెలిపినారు. వెంటనే సుబేదారి పోలీస్ స్టేషన్ కి ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి గారికి ఫిర్యాదు చేయగా పోలీస్ కానిస్టేబుల్ ఎండి లియాఖత్ ఆలీ వెంటనే స్పందించి త్వరితగతిన సంగి. నిశ్చిత పోగొట్టుకున్న 6 గ్రాముల బంగారు గొలుసు ను వెతికి తేదీ.12/3/25 రోజున ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా అప్పగించనైనది.కానిస్టేబుల్ లీదీ. లియాఖత్ ఆలీ ని అభినందించిన ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి.

# సర్పంచ్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

బచ్చన్నపేట, మార్చి12,ప్రభాతవార్త :

పెండింగ్ బిల్లులు అందని సర్పంచ్లు తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా బచ్చన్నపేట మండలంలోని మాజీ సర్పంచ్లను బుధవారం పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేశారు. బచ్చన్నపేట మండలం మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి తో పాటు పలువురు మాజీ సర్పంచ్లను అరెస్ట్ చేసి, పోలీస్స్టేషన్కు తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచ్లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందంటూ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి ఆరోపించారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల సర్పంచ్లకు రూ.1300 కోట్లు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో వీధి దీపాల నిర్వహణ, అంతర్గత మురుగుదొడ్లు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠ ధామం, మన ఊరు మన బడి, పల్లె ప్రగతి, జీపీ భవన నిర్మాణాలు వంటి అభివృద్ధి పనులకు సొంత నిధులు వెచ్చించి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పెండింగ్ బిల్లులు అంద క రాష్ట్రంలోని 12,769 మంది మాజీ సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీ చెల్లించాలని చెల్లించమని అడుగుతే సర్పంచ్ బిల్లుల చెల్లించమని న్యాయంగా అడుగుతే గత ప్రభుత్వం పెండింగ్లో పెట్టారనే సాకుతో చెల్లించడం లేదన్నారు గత ప్రభుత్వంలో చేసిన కాంట్రాక్టు పనులకు బడ బడ కాంట్రాక్టర్లకు మాత్రం 20!! శాతం కమిషన్ తీసుకుని వారికి మాత్రమే బిల్లులు విడుదల చేస్తూ సర్పంచుల బిల్లులు పై ఎలాంటి కమిషన్ రాదని ఉద్దేశంతో సర్పంచ్ల బిల్లులు విడుదల చేయకుండా జాప్యం చేస్తూ సర్పంచ్లను అనేక ఇబ్బందుల గురి చేస్తున్నారని అన్నారు కేవలం కమిషన్ల కోసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ఇప్పటికైనా మీకు కావలసిన కమిషన్లు తీసుకుని మా యొక్క పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు బచ్చన్నపేట ఎస్ఐ ఎస్ కె హమీద్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్లను ముందస్తుగా ఆరెస్టు చేసి స్టేషన్కు తరలించారు.అనంతర సొంత పూచీ కత్తుపై వదిలి పెట్టారు అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు నారెడ్ల బాల్ రెడ్డి వడ్డేపల్లి మల్లారెడ్డి కోనేటి స్వామి ముసిని రాజు గౌడ్ శివరాత్రి రాజ నరసయ్య తాతిరెడ్డి శశిధర్ రెడ్డి పర్వతం మధు ప్రసాద్ మహమ్మద్ ఆజాం తదితరులున్నారు

## వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి

**చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త**

వ్యవసాయ బావిలో పడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో నెలకొంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తొగరు విజయపాల్‌రెడ్డి(45) అనే వ్యక్తి నర్సంపేటలో ప్లైవుడ్ వ్యాపారస్తుడిగా, తన వ్యవసాయాన్ని సైతం చేయిస్తుంటాడన్నారు. కాగా రోజు ఉదయమే వాకింగ్‌కు వెళ్లి అలానే వ్యవసాయ బావి వద్దకు వస్తుంటాడన్నారు. కాగా బుదవారం తెల్లవారుజామునే వెళ్లిన విజయపాల్‌రెడ్డి తిరిగి ఇంటికి రాలేదన్నారు. వ్యవసాయ బావివద్దకు ద్విచక్ర వాహనం మాత్రమే కనిపించగా ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి ఉందన్నారు. దీంతో కుటుంబ సభ్యులు, బందువులు, స్థానికులు పరిసర ప్రాంతాల్లో గాలింపు చేశారు. అలాగే వ్యవసాయ బావుల్లో నీటిని తీస్తుండగా అందులో శవమై కనిపించాడన్నారు. కాగా మృతుడికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన అతను ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతిచెంది ఉంటాడన్నారు. కాగా మృతుని తల్లి సులోచన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు.

## అఘాయిత్యం నేపథ్యంలో మహిళ ఆత్మహత్యాయత్నం

**చెన్నారావుపేట,మార్చి 12, ప్రభాతవార్త**

ఓ వ్యక్తి అఘాయిత్యం చేయబోతున్న నేపథ్యంలో మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామంలో బుధవారం నెలకొంది.స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన మహిళా మధ్యాహ్నం ఇంట్లో ఉన్న సమయంలో ఇదే గ్రామానికి చెందిన దినపత్రిక విలేకరి ఇంట్లోకి వచ్చాడన్నారు.సదరు మహిళను బలాత్కారం చేయబోయాడన్నారు.దీంతో సమీపంలో ఉన్నావారు చూసే క్రమంలో పారిపోయాడన్నారు.కాగా ఈ సంఘటనతో అవమానానికి గురైన మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు.వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా ఈ ఘటనపై నెక్కొండ సిఐ చెన్నారావుపేట ఎస్ఐలు గ్రామానికి చేరుకొని వివరాలు ఆరా తీసినట్లు తెలిసింది.ఇదే విషయంపై ప్రభాతవార్త ఎస్సైని అడగగా ఘటన జరిగింది నిజమేనని దీనిపై పూర్తి వివరాలు రావాల్సి ఉందన్నారు.

## బొలెరో-బైక్ ఢీ

### -ఇద్దరికి తీవ్ర గాయాలు

**మరిపెడ,మార్చి12,ప్రభాతవార్త:**

బొలేరో వాహనం ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం మరిపెడ మండలకేంద్రంలోని శ్రీరామ పెట్రోల్‌బంక్ వద్ద చోటుచేసుకుంది.



స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన నరేందర్‌నాయక్, హన్మకొండకు చెందిన గొర్రె కుమార్‌లు మరిపెడ నుండి మహబూబాబాద్‌కు బైక్‌పై వెళ్తుండగా వరంగల్ నుండి ఖమ్మం వెళ్తున్న బొలేరో వాహనం బైక్ వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా 108వాహనం ద్వారా మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి మరిపెడ పోలీసులు చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**పరకాల మార్చి 12 (ప్రభాత వార్త )**

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారినిపరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా తిరుమలకు చేరుకున్న ధర్మారెడ్డి బుదవారం తెల్లవారుజామున సుప్రభాత సేవ సమయంలో స్వామివారిని దర్శికుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వారికి రంగనాయకుల మంటపంలో ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. అధికారులు తీర్థప్రసాదాలు అందించారు. పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి ఏటా తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు.

## కస్తూర్బా గాంధీ గురుకులాన్ని సందర్శించిన డిఇఓ డి.వాసంతి.

**శాయంపేట, మార్చి 12,( ప్రభాతవార్త)**

మండలంలోని కస్తూరి భా గాంధీ బాలిక గురుకుల విద్యాలయంను బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి సందర్శించారు. ఈ మేరకు డిఇఓ పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షల విద్యార్థుల సామర్థ్యాన్ని తరగతి గదుల నిర్వాపణను, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం చేసి మంచి ఫలితాలు సాధించాలని ప్రిన్సిపల్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ పాటు జిసిఇఓ సునీత, ఎంఈఓ బిక్షపతి, ఎకోఆర్డినేటర్ బి.సుదర్శన్ రెడ్డి ఉన్నారు.




## ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలి

**పరకాల మార్చి 12( ప్రభాత వార్త )**

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ డిమాండ్ చేశారు.బుదవారం పరకాల పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 3వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో ముఖ్యఅతిథిగా పాల్గొని దీక్షను ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ మాట్లాడు తూ.. ఎస్సీ వర్గీకరణ పైన ప్రభుత్వం నియమించిన గౌరవ జస్టిస్ షమిమ్ అక్తర్ నివేదిక ఆధారంగా వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండ ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను విడుదల చేస్తూ మాదిగలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 1 సుప్రీంకోర్టు ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షి గా వర్గీకరణ చేస్తామని అవసరమైతే ఇది వరకు ఇచ్చిన నియామకాల ఫలితాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ప్రత్యేకమైన ఆర్డినెన్సు తీసుకు వచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి ఇప్పుడు వర్గీకరణ అమలు చేయకుండా గ్రూప్ 1 , 2 , 3, హెచ్.డబ్ల్యు.వో ఎక్సటెన్షన్ ఆఫీసర్ జాబ్స్ ఫలితాల విడుదల చెయ్యటం మాదిగలను మోసం చెయ్యటమేనని తెలిపారు. ఉద్యోగ నియమాకాలు వర్గీకరణ అమలు చేశాకే వర్గీకరణతో కూడిన ప్రభుత్వ నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి కూడా పునరలోచించుకోవాలని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని తన నిలబెట్టుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ కుమార్, మంగళపల్లి రాజు, బొచ్చు శ్రీనివాస్, చెరుకు వేణు, తిక్క రాజు, కొయ్యడజశ్వంత్, బొచ్చు బాబు పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీ మి లి షియా సభ్యులు కొరియర్లు అరెస్ట్

### నిషేధితమావోయిస్టు పార్టీకి సహకరిస్తే ఉపేక్షించేది లేదు

### ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం**

ప్రభుత్వ నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు మిలిషియా సభ్యులు ,ఇద్దరు కొరియర్లను అరెస్టు చేసినట్లుఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు సిపిఐ మావోయిస్టు కార్యకాలపాల కట్టడిలో భాగంగా ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వాజేడు పోలీసులు మండలంలోని మురుమూరు రోడ్డు మూలమలుపు వద్ద తేది: 11.03.2025 నాడు సాయంత్రం 18:30 గంటల సమయంలో వాజీడు పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా నలుగురు అనుమానస్పదా స్థితిలో ఉండగా వారిని పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద నుండి ప్రేలుడు సామాగ్రి కార్డెక్స్ వైరు, డెటోనేటర్స్ మరియు టిఫిన్ బాక్స్, బ్యాటరీస్, మెడిసిన్స్, ఇతర వస్తువులు మరియు ఒక మోటార్ సైకిల్ స్వాధీనము చేసుకొని వారిని విచారించగా ఇల్లెందుల విజయ్, సిపిఐ మావోయిస్టు పార్టీ కొరియర్, శ్రీ/ని తిమ్మంపేట గ్రామం, జాఫర్ ఘడ్, మండలం, జనగాం జిల్లా.ఈరెల్లి నాగరాజు, సిపిఐ మావోయిస్టు పార్టీ కొరియర్, శ్రీ/ని తీగారం గ్రామం, జాఫర్ ఘడ్ మండలం, జనగాం జిల్లా,మడివి పాండు,సిపిఐ మావోయిస్టు మిలిషియా సభ్యుడు,శ్నిపాముసూరు గ్రామం, బర్లగూడెం బి.శి,వెంకటాపురం మండలం, ములుగుజిల్లా,మడివి భీమా ౖ/ని లేటు బూదు,సిపిఐమావోయిస్టు మిలిషియాసభ్యుడు,శ్నిపాముసూరు గ్రామం,బర్లగూడెంబి.శి,వెంకటాపురంమండలం వీరు,ములుగు జిల్లాలో గత కొంత కాలంగా ఇల్లెందుల విజయ్ మరియు ఈరెల్లి నాగరాజు నిషేదిత సిపిఐ మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే చొక్క రావు !! దామోదర్ కి కొరియర్లుగా మరియు పాములూరు గ్రామానికి చెందిన మడివి పాండు మరియు మడివి భీమా మావోయిస్టు పార్టీలో మిలిషియా సభ్యులు గా పని చేయడం జరుగుతుందని,ఈ నలుగురు నిషేదిత మావోయిస్ట్ పార్టీ సూచనలు మేరకు వారికీ నిత్యవసర వస్తువులు మరియు ।నిదీ ల తయారీలో ఉపయోగించే ప్రేలుడు సామాగ్రి సరఫరా చేస్తూ, పోలీస్ పార్టీల యొక్క కదలికల సమాచారం తెలుసుకొని పార్టీ కి తెలియజేస్తూ సిపిఐ మావోయిస్టు పార్టీ కి సహకరిస్తున్నారు అని విచారణ లో తెలిసినదని, తేది: 10.03.2025 నాడు నిషేదిత సిపిఐ మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే చొక్క రావు !! దామోదర్ వారి పార్టీ కొరియర్లు అయినా ఇల్లెందుల విజయ్, ఈరెల్లి నాగరాజులకి వారికీ కావాల్సిన వస్తువులు, మెడీసీన్స్ మరియు వారి వద్ద ఉన్న ప్రేలుడు సామాగ్రి తీసుకొని మురుమూరు మూలమలుపు వద్దకు వస్తే, వీరిని పార్టీ వద్దకు తీసుకొని రావడానికి పాములూరు కి చెందిన ఇద్దరు మిలిషియా సభ్యలను మద్దతుగా పంపుతానని సమాచారం పంపగా తేదీ: 11.03.2025 నాడు ఇల్లెందుల విజయ్, ఈరెల్లి నాగరాజు ఇద్దరు కలిసి విజయ్ యొక్క మోటార్ సైకిల్ మీద పార్టీ చెప్పిన సామాన్లు తీసుకొని మూరమూరు మూల మలుపు వద్దకి చేరుకున్నారు, అప్పటికే పార్టీ ఆదేశాల మేరకు పాములూరు గ్రామానికి చెందిన మిలిషియాసభ్యులు మడివి పాండు మరియుమడివిభీమా తిరుగు ప్రయాణంలోపోలీసులనుచంపడానికి।నిదీ లు ఆమర్చడానికి వారి వెంట ప్రేలుడు సామాగ్రి మరియు పార్టీ కోసం కొన్ని వస్తువులు తీసుకోని మూరమూరు మూల మలుపు వద్దకు చేరుకోగా, అక్కడ వేచియున్న ఇల్లెందుల విజయ్ మరియు ఈరెల్లి నాగరాజు లను కలుసుకొని మావోయిస్టు పార్టీ ఆదేశాల మేరకు ఈ నలుగురు పార్టీ వద్దకు వెళ్తుండగా వీరిని అరెస్ట్ చేయడం జరిగిందని, తదుపరి రిమాండ్ నిమిత్తం కోర్టు ఎదుట వీరిని హాజరుపరిచడం కొరకు పంపనైనదని తెలిపారుప్రభుత్వ నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీ కి ఎవరు సహకరించిన ఉపేక్షి ంచేది లేదని వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తిళిశి తెలిపారు ఈ కార్యక్రమం లో బండారి కుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటాపురం, వాజేడు శ్రీ। రాజుకుమార్ , వెంకటాపురం శ్రీ। తిరుపతి రావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్..

### 12 కిలోల 765 గ్రాముల గంజాయి స్వాధీనం..

**మహాముత్తారం, మార్చి 12, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా ఏర్పాటు చేయడంలో భాగంగా భూపాలపల్లి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ ఖారే ఆదేశాల మేరకు పక్కా సమాచారంతో మంగళవారం బీహార్ రాష్ట్రానికి చెందిన గణేష్ ఠాకూర్ వ్యక్తి నలంద జిల్లాలో గౌరీ గ్రామంలో ఇతని స్వగ్రామం కాగా గత మూడు సంవత్సరముల నుండి ఘన్పూర్ మండలం చెల్పూరు గ్రామం లో రైస్ మిల్ నందు గుమాస్తాగా పనిచేస్తూ,



గుమాస్తాగా పని చేస్తే వచ్చే జీతం డబ్బులు సరిపోక అధిక మొత్తంలో డబ్బు సంపాదించిన ఆశతో విశాఖపట్నం మారుమూల ప్రాంతాల నుండి తక్కువ రేటుకు గంజాయి కొనుగోలు చేసి ముత్తారం మండలం పరిసర గ్రామాలలో దానిని ఎక్కువ ధరకు అమ్ముకొనుటకుగాను రాగా, అతనిని ముందస్తు సమాచారంతో అడవి ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తన సిబ్బందితో కలిసి యామాన్ పల్లి గ్రామ శివారులో గల చెరువు వద్ద పట్టుకొని అతని వద్ద నుండి 12 కిలోల 765 గ్రాముల గంజాయిని సీజ్ చేసి అతనిపైన ఎన్ పిఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. నిందితుడు ఇంతకుముందు ఇదేవిధంగా ఘన్పూర్ పోలీస్ స్టేషన్లో గంజాయి విక్రయిస్తూ పట్టుబడగా కేసు నమోదు చేసి జైలుకు పంపగా బెయిలు పై ఇటీవలే బయటికి వచ్చి మరల అదేవిధంగా గంజాయి రవాణా చేయగా పట్టుబడవడమైనదని తెలిపారు. ఎవరైనా గంజాయిని సరఫరా చేసిన, కలిగి ఉన్న వాడుతున్న వారి పైన కఠిన తరంగా చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాటారం డీస్పీ జి. రామ్మోహన్ రెడ్డి తెలియజేశారు. ఇట్టి విలేకరుల సమావేశంలో కాటారం సిఐ నాగార్జున రావు , సిసిఎస్ ఎస్ఐ భాస్కర రావు , అడవి ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.




# 2వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు

**బీసీ సంఘాల నాయకుల సంపూర్ణ మద్దతు**

**వర్గీకరణ అయ్యే వరకు నియామకాలు నిలిపి వెయ్యాలి**

**గడ్డం స్వామి ముదిరాజ్, పిడుగు బాపు యాదవ్**

**మాదిగలకు ద్రోహం చేస్తే తగిన మూల్యం తప్పదు..**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

*మహాదేవపూర్, మార్చి 12, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండల కేంద్రములో రెండవ రోజు ఎమ్మార్పీఎస్ చేస్తున్న నిరసన



కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు వారి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ.. ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గడ్డం స్వామి ముదిరాజ్ మాట్లాడుతూ మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై ముఖ్యమంత్రి చొరవ చూపాలని వర్గీకరణ అయ్యేవరకు నియమకాలు ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు. యాదవ సంఘం మండల నాయకులు పిడుగు బాపు యాదవ్ మాట్లాడుతూ మాదిగలు గత 30 సంవత్సరాలుగా నిరంతరం పోరాడుతున్నారని వాటి ఫలితాలు దక్కకుండా ప్రభుత్వం నియమాకాలు విడుదల చేయడం సరైనది కాదని ప్రభుత్వం పునరాలోచించి వర్గీకరణ అయ్యేవరకు నియామకాలను నిలిపివేలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మాదిగల పై వివక్ష చూపుతుందని ఇచ్చిన మాట తప్పి ముఖ్యమంత్రి రేవంత రెడ్డి బాధ్యత రహితంగా వ్యవహరించడం చాలా దుర్మార్గమైన చర్య అని వర్గీకరణ బిల్లును ఆమోదించవ జేసిన తర్వాతనే నియామకాలు చేపట్టాలని అలా కాకపోతే రాష్ట్ర అగ్నిగుండం అయితది మాదిగల ఆగ్రహానికి గురి కావద్దని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బెల్లంపల్లి మల్లేష్, చింతకుంట్ల సదానందం, కొలుగూరి శ్రీకాంత్, లింగాల సుశాంత్, చింతకుంట్ల సాయి తదితరులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు హయాంలో మండలం మరింత ముందుకు

**తాడిచర్ల సొసైటీ చైర్మన్ ఇప్పముండయ్యా**

*మల్హర్ రావు, మార్చి 12, ప్రభాతవార్త*



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హయాంలో మండలం మరింత ముందుకు సాగుతుందని ఇప్పమొండయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట ఇచ్చిన విధంగా ఖమ్మం పల్లి భూపాలపల్లి రోడ్డు నిర్మాణానికి 33.70 కోట్లు విడుదల చేసి తన మాట నిలుపుకున్న మహా నాయకుడు దుద్దిల్ల శ్రీధర్ బాబు అని అన్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా కొయ్యూరు రుద్రారం, అంసాంపల్లి నాచారం గ్రామాలకు నిధులు విడుదల చేస్తూ మండలంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి అంటే ఇది అని చేసి చూపిస్తున్న గొప్ప నేత అని అన్నాడు, మండల ప్రజల సౌకర్యార్థం ప్రతి సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా 108 వాహనాన్ని అందుబాటులో ఉంచడం జరిగిందని ఇలా చెప్పుకుంటూ పోతే ప్రగతి పథములో మల్హర్ రావు అనే నినాదంతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఖమ్మం పెల్లి నుండు భూపాలపల్లికి నిర్మిస్తున్న రెండు వరుసల రహదారిలో మధ్యలో వచ్చిన ఊర్లలో సెంట్రల్ లైటింగ్ సిస్టం మరియు చౌరస్తాల వద్ద స్టాటూలు ఏర్పాటు చేయాలని ఆదేశించారని దీంతో కనివిని ఎరుగని అద్భుతమైన ఆహ్లాదకరమైన వాతావరణం ఆవిష్కృతం అవుతుందని చైర్మన్ అన్నారు. ఇంతటి అభివృద్ధికి నిధులు సమకూరుస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం

*మహాముత్తారం, మార్చి 12, ప్రభాతవార్త*



మహముత్తారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కొర్లకుంట నందు బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పాలన దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం వలన విద్యార్థులలో నాయకత్వ పటిమ అభివృద్ధి చెందుతుందని, విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించడంలో విద్యార్థులకు ఏ విధంగా బోధించాలో వారిని ఎలా క్రమశిక్షణలో ఉంచాలో అన్ని విషయాల పట్ల అవగాహన ఏర్పడుతుందని, అలాగే వివిధ విషయాల పట్ల ఏకాగ్రతను పెంపొందించుకుంటారని వారు అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ కృష్ణ మోహన్, మీన సతీష్ కుమార్, సమ్మయ్య, మోనిక, స్వాతి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## సుంకం చెల్లించని అక్రమ మద్యం పట్టివేత

*మహాముత్తారం, మార్చి 12, ప్రభాతవార్త*



సుంకం చెల్లించని అక్రమ మద్యాన్ని మహాముత్తారం మండలంలో కాటారం ఎక్సైజ్ అధికారులు బుధవారం పట్టుకున్నారు. డిప్యూటీ కమీషనర్, వరంగల్ డివిజన్ జి.అంజన్ రావ్ మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైస్ ఆఫీసర్, భూపాలపల్లి జిల్లా వి. శ్రీనివాస్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైస్ సూపరింటెండెంట్ ఎం. లింగాచారి ఆధ్వర్యంలో ఏపీ ఎన్ఫోర్స్మెంట్, వరంగల్, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్, భూపాలపల్లి మరియు ప్రోహిబిషన్ మరియు ఎక్సైస్ స్టేషన్, కాటారం వారు ఏకకాలంలో మహాముత్తారం మండలంలోని కనుకునూరు, సింగంపల్లి, మహాముత్తారం మరియు నర్సింగాపూర్ గ్రామాలలో అక్రమ మరియు సుంకం చెల్లించని మద్యం అమ్ముకాల వారిపై దాడులు నిర్వహించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని మొత్తం 5 గురి వ్యక్తులమీద వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో 9.375 లీటర్ల సుంకం చెల్లించని మద్యంను మరియు 21.96 లీటర్ల అక్రమ మద్యం ను మరియు 22.1 లీటర్ల బీర్ ను స్వాదీనపరుచుకోవడం జరిగిందన్నారు. వీటితోపాటు 2 మొబైల్స్ ను స్వాదీనపరుచుకోవడం జరిగిందని తెలిపారు. కాటారం డివిజన్ లో ఎక్కడైనా సుంకం చెల్లించని మరియు అక్రమ మద్యంను ఎవరైనా అమ్మినా, కలిగిన, రవాణా చేసిన చట్టం ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ దాడులలో పాల్గొన్న అధికారులు కాటారం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైస్, ఏపీ ఎన్ఫోర్స్మెంట్, వరంగల్ ఎన్. రజిత, ఏపీ ఎన్ఫోర్స్మెంట్, వరంగల్ జీ, లో. చంద్రశేఖర్, సిబ్బంది రామచందర్, శ్రీకాంత్, హెడ్ కాన్స్టేబుల్, డీటీఫ్, భూపాలపల్లి జె బాలు, పి. హరిబాబు హెడ్ కాన్స్టేబుల్స్, ఏపీ ఎన్ఫోర్స్మెంట్, వరంగల్, వెంకట్రాజు, కోటేష్, శివకుమార్, రమణ, వరుణ్ కానిస్టేబుళ్లు తతిదరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను అంతమొందించాలా

**-ఎంపిడివో శ్రీవాణి**

*చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త*



కొంత మంది దళారులు నేరగాళ్లు అమాయకపు ప్రజలను చేరవేసి మానవ అక్రమ రవాణాను అంతమొందించాలని ఎంపిడివో శ్రీవాణి అన్నారు. స్థానిక గ్రామీణ పేదరిక నిర్మూళన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం వివిధ గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు క్షేత్రస్థాయి సిబ్బందికి మానవ అక్రమ రవాణాపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికి నేరాలు సైతం అంతే వేగంగా జరుగుతున్నాయన్నారు. వీటిపై ముఖ్యంగా మహిళలు చైతన్యవంతం కావాలన్నారు. చిన్నారుల దత్తత విషయంలో సైతం చట్టాలకు లోబడి నడుచుకోవాలన్నారు. అంతే తప్పా చట్టాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. తమవంతు బాధ్యతగా గ్రామ సంఘాల బాధ్యులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, సమైఖ్య అధ్యక్షురాలు హైమ, లక్ష్మి, మమత, సీసీలు మంజుల, సుజాత, కట్టయ్య, మాణిక్యం, వీవోఏలు కుమారస్వామి, హైమ, ఆమని, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు

*నెక్కొండ, మార్చి 12, ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన రిపోర్టర్ రాంప్రసాద్ తండ్రి మోదుగుల సాంబ శివరావు మృతిచెందగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగ ప్రశాంత్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, మెట్టు నరసింహారెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్‌రావు, ఈదునూరి ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్‌కుమార్, వనం యాకాంతం, మహ్మద్ అఫ్జల్, ఎండి పాషా, దుర్గాల అశోక్, బిక్కిరెడ్డి, వెంకటరెడ్డి, కొంగర దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయాలి

*దుగ్గొండి, మార్చి 12, ప్రభాతవార్త*

గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేవిధంగా నిరంతరం పాటుపడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం జడ్పిహెచ్ఎస్ దుగ్గొండి హైస్కూల్లో ట్విన్నింగ్స్ స్కూల్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో కొత్త విధానాన్ని తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నభోజనం, రవాణా సౌకర్యం, ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుశీల, లీలావతి, రవి, పోలోజు బిక్షపతి, శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీలను భద్రంగా కాపాడుకోండి

## ప్రపంచ కిడ్నీ దినోత్సవ సందర్భంగాప్రముఖ కిడ్నీ స్పెషలిస్ట్ డాక్టర్ కూమారస్వామి



*మార్చి 12, ప్రభాతవార్త బాలసముద్రం :*

ప్రపంచ కిడ్నీ దినోత్సవం అనగా మూత్ర పిండాల ప్రాముఖ్యత, ఆరోగ్యం మరియు దాని సంబంధిత వ్యాధుల పై దృష్టి సారించే ప్రపంచ ఆరోగ్య అవగాహన అని డాక్టర్ కుమార్ స్వామి అన్నారు. ఎర్లీ డిటెక్టివ్ ,ప్రోటేక్ట్ కిడ్నీ ప్రపంచ కిడ్నీ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 2వ గురువారం జరుపు కుంటాము.ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 10 మందిలో ఒకరు దీర్ఘ కాలిక మూత్ర పిండాల వ్యాధి తో బాధపడుతున్నారు. ఎందుకంటే ఇది ఏ వయసులో నైనా ఈ వ్యాధి వ్యాప్తి చేందుతుంది, జన్యు పరంగా దక్షి ణాసియా భౌగోళిక ప్రాంతం లో ప్రజలు అంటే భారతదేశం పాకిస్తాన్ బంగ్లాదేశ్ మరియు శ్రీలంక ప్రజలు ఈ వ్యాధిబారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కిడ్నీ యొక్క ముఖ్య పని ఏమిటంటే శుభ్రపరచడం శరీరంలోని అనవసరమైన పదార్థాలను మూత్రం ద్వారా పంపించి వేస్తుంది. శరీరంలోని నీటిని సమపాలుగా ఉంచడం కిడ్నీ శరీరానికి కావలసిన వీటిని మాత్రం ఉంచి మిగిలిన నీటిని బయటకు పంపిస్తుంది. అలాగే కిడ్నీ శరీరంలోని సోడియం పొటాషియం క్లోరిన్ మెగ్నీషియం ఫాస్ఫరస్ బైక్ పదార్థాలను సమపాళ్లలో ఉంచుతుంది. పొటాషియం సూర్యం ఎక్కువగా తక్కువగా అవటంతో మెదడు పైన, గుండె పైన, ఎముకల పైన ప్రభావం పడవచ్చును. కిడ్నీ పలు విధములైన హార్మోన్లని అదుపులో ఉంచుతుంది, కిడ్నీ శరీరంలో నీరు లవణ పదార్థాలు, ఆమ్ల పదార్థాలను సమన్వయం చేకూరుస్తుంది, అలాగే కిడ్నీ సమస్యలు రావడానికి ప్రధాన కారణం బిపి, రక్తపోటు, షుగర్, స్థూలకాయం, మత్తు పదార్థాలు, పెయిన్ కిల్లర్స్ అధికంగా వాడటం, మరియు దీర్ఘకాలిక సమస్యలు అంతేకాక వంశపారంపర్యంగా జన్యురీత్యా 30 సంవత్సరాలు పైబడిన వారికి ఎక్కువగా వస్తుంది. దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధి (సి కే డి) మొదటి దశలో కనుగొనటం కష్టం, ఈ వ్యాధికి ఎలాంటి లక్షణాలు కనబడవు. చాలామంది పేషెంట్స్ సి కే డి చివరి దశలో సంప్రదించడం జరుగుతుంది. మొదటి దశలో వ్యాధిని కనుగొనాలంటే ప్రతి సంవత్సరం క్లీనింగ్ టెస్ట్ చేయించుకోవాలి, డాక్టర్ సలహాలు పాటిస్తూ కిడ్నీ మొదటి దశలో ఉన్నప్పుడు డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలి అని అన్నారు. ఆల్కహాలు సీడీకే డిటెక్టివ్ అయినప్పుడు అధిక ప్రోటీన్లు మాంసకృతులు ఉండే పదార్థాలు తగ్గించాలి, వ్యాధి చివరి దశలో ఉన్నప్పుడు పొటాషియం అధికంగా ఉండే పండ్ల రసాలు, కొబ్బరినీళ్లు తక్కువ తీసుకోవాలి, అలాగే డయాలసిస్ చేసుకునే వ్యాధిగ్రస్తులకు ఈ క్రింది సూచనలు పాటించాలని అన్నారు. వారంలో మూడుసార్లు లేక రెండుసార్లు డయాలసిస్ చేయించుకోవాలని, ద్రవపదార్థాలు తక్కువ మోతాదులు తీసుకోవాలని, పండ్ల రసాలు, కొబ్బరినీళ్లు తీసుకోవడం మానేయాలని, ప్రస్తుతం ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో జనాభా అనుకూలంగా నెఫ్రాలజీ స్పెషలిస్టులు, డాక్టర్లు అందుబాటులో లేరు కావున వెంటనే జనాభా అనుకూలంగా నెఫ్రాలజీ స్పెషలిస్ట్ లను ప్రభుత్వం నియమించాలని అన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే మాజీ ఎమ్మెల్యే ధర్నా.!!

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి.

*శాయంపేట, మార్చి 12, (ప్రభాతవార్త)*


భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి రాజకీయ లబ్ధి కోసమే రైతులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ ధర్నా పేరుతో దివాలాకోరు రాజకీయాలు చేస్తున్నాడని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ చలివాగులో పరివాహక ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని మాజీ ఎమ్మెల్యే ధర్న చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా చలివాగులో నీటి లెవెల్స్ తగ్గిపోయినప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు ధర్నా చేస్తే అక్రమ కేసులు నమోదు చేయించిన హీన చరిత్ర వారిదని మండిపడ్డారు. ఉనికి కోసం రైతులను ఆందోళనకు గురి చేయొద్దని సూచించారు.భూగర్భ జలాలు అడుగంటిన తరుణంలో చలివాగులో వీటి లెవెల్స్ తగ్గడం జరిగిందని, అందుకు రైతులకు ఇబ్బంది కలగకుండా ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి నీటి లిఫ్టింగ్ నిలిపివేయించడం జరిగిందని గుర్తు చేశారు.చలివాగు కాలువల మరమ్మత్తులు జరుగుతున్న తరుణంలో క్రాప్ హాలిడే ప్రకటించినప్పటికీ రైతుల విజ్ఞప్తి మేరకు జాలు కలువ ద్వారా నీటిని విడుదల చేసి చిత్తశుద్ధిని చాటుకున్నామని వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే అధికారంలో ఉండగా చలివాగు ను అడ్డుపెట్టుకొని చాపల వ్యాపారం చేశారని, కట్ట ఎత్తుగా పోయిస్తానని హామీ ఇచ్చి గెలిచాక విస్మరించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి, రేణికుంట్ల సదయ్య,వలి హైదర్,దుబాసి కృష్ణమూర్తి, వైద్యుల వెంకటరాజు రెడ్డి, ఆదిరెడ్డి, లడే రాజ్ కుమార్, ఐలయ్య, కట్టయ్య, మార్కండేయ, డిటి రెడ్డి, బాసవి రవి, సదయ్య,జక్కుల నరేష్, రాజు, జగన్, రాజయ్య, రజనీకాంత్ పాల్గొన్నారు.



# నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి

*ప్రభాతవార్త సుబేదారి:*

గ్లోబల్ హోప్ చాలెంజ్ సేవలు అభినందనీయమని హనుమకొండ జిల్లా సంక్షేమ శాఖ అధికారి (డి డబ్ల్యు ఓ) జయంతి అన్నారు. గ్లోబల్ హోప్ చాలెంజ్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 20 మంది వికలాంగులు, వితంతువులు, అనాధలకు, నెలకు సరిపడా నిత్యవసర సరుకులను దేవుని సంఘం జనరల్ పాస్టర్ కిమ్ జ్యో చ్యోల్ కలిసి ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ.. కుటుంబ పెద్దదిక్కును కోల్పోయి జీవనం గడవనటువంటి నిరాశ్రాయులకు చేయూతనందించడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు ఎల్లవేళలా వారికి అండగా ఉంటారు అని ఆమె పేర్కొన్నారు. వాతావరణం సంక్షోభాలు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి నిరంతరం సేవలు చేస్తున్న గ్లోబల్ హోప్ ఛాలెంజ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జట్టి జయంతి, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ డి కళ్యాణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...







# అంగన్వాడీ భవనాలకు మోక్షం ఎప్పుడో?

## అరకొర వసతులతో అద్దె భవనాల్లో అంగన్వాడీ కేంద్రాలు

## ఇరుకు గదులు, అరకొర వసతులు

## ఒకే గదిలో వంట, చదువు

## అవస్థలు పడుతున్న చిన్నారులు

*( పరకాల ప్రభాత వార్త )*

0 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల విద్య, ఆరోగ్య స్థితిని మెరుగుపరచడానికి, పిల్లల సరైన మానసిక, శారీరక, సామాజిక అభివృద్ధికి పునాది వేయడానికి అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటికి పక్కా భవనాలు లేక పరకాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అద్దె భవనాల్లో సమస్యల వలయంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్నాయి. పరకాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 149 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిలో సొంత భవనాలు కొన్ని కేంద్రాలకు మాత్రమే ఉన్నాయి. మిగిలిన కేంద్రాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. అవి కూడా పాడుబడిన ఇండ్లలో, శిథిలావస్థకు చేరిన ఇండ్లలో, సంఘ భవనాల్లో ఇరుకు గదులలో అరకొర వసతుల మధ్య నడుస్తున్నాయి. పిల్లలకు చుట్టుపక్కల ప్రశాంతమైన వాతావరణం లేకపోవడం, అద్దె భవనాల్లో సరైన వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోపక్క పిల్లలకు బాలింతలకు గర్భిణీలకు దూరంగా కాకుండా వారి పరిసర ప్రాంతాలలో అంగన్వాడీ పరిధిలోనే అంగన్వాడీ భవనం ఉండాలి అనే నిబంధనతో వసతులు లేకున్నా వారు ఆ భవనాల కోసం 1000 నుంచి 2000 వరకు అద్దె చెల్లిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రానికి ఒక వంట గది రెండు తరగతి గదులు ఒక బాత్రూంతో పాటు ఆట స్థలం ఉండాలి. ప్రభుత్వం చెల్లించే తక్కువ అద్దెలకు ఇలాంటి వసతులు ఉన్న ఇల్లు దొరికే పరిస్థితి లేదు. ప్రతినెల ప్రభుత్వం పిల్లలకు, గర్భిణీలకు బాలింతల కోసం పంపుతున్న పౌష్టికాహారం, కోడిగుడ్లు, వంట సామాగ్రి ఒకే గదిలో ఉంచడానికి వీలుపడడం లేదని, దానితోపాటు వర్షాకాలంలో పిల్లలను సైతం ఒకే గదిలో కూర్చోబెట్టడం వారికి సమస్యగా మారిందని అంగన్వాడీలు, పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పాలకులు స్పందించి అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలని వారు కోరుతున్నారు.

**అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలి**

అంగన్వాడీ కేంద్రం నిర్మించాలంటే కనీసం 200 నుంచి 250 గజాల వరకు స్థలం సరిపోతుంది. గ్రామాలలో ప్రభుత్వ స్థలాలు గుర్తించి అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**వెలవెలబోతున్న అంగన్వాడీ కేంద్రాలు..**

ఒకపక్క ప్రభుత్వ పాఠశాలలు మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల పథకాల ద్వారా మెరుగులు దిద్దుతూ ఉంటే మరోపక్క అంగన్వాడీ కేంద్రాలను పట్టించుకోకపోవడంతో వెలవెలబోతున్నాయి. అంగన్వాడీ సొంత భవనాల ఏర్పాటు కోసం ఐసిడిఎస్ డిపార్ట్మెంట్, జిల్లా పై అధికారుల దృష్టి సాధించాలని కోరుతున్నారు.

# గురుకులాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రత, వసతులపై ప్రత్యేక దృష్టిని పెట్టాలి..

## కలెక్టర్ పి.ప్రావీణ్య..

*ప్రభాతవార్త సుబేదారి:*

గురుకులాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రత, టాయిలెట్ల నిర్వహణ బాగుండే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాలు, కస్తూరిబా విద్యాలాయాల్లో ఫుడ్ సేఫ్టీ, వసతుల కల్పన, ఇతర అభివృద్ధి పనుల పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం 110 గురుకులాలు ఉన్నాయని, భోజనం, ఇతర వసతులను జిల్లా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ కలెక్టర్ కు వివరించారు. గురుకులాల్లో తాగునీరు, టాయిలెట్స్, మెష్ డోర్స్, కాంపౌండ్ వాల్స్, ఇతర మౌలిక వసతుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివిధ గురుకులాల్లో సమస్యలు కలెక్టర్ అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికీ తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గురుకులాల్లో కల్పిస్తున్న వసతుల పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గురుకులాల్లోని అన్ని వసతులు బాగుండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల విద్యాలయాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు అందించే భోజనం మెనూ ప్రకారం నాణ్యతగా అందించాలని, బియ్యం, పాలు, కూరగాయలు, ఇతర సరకులు నాణ్యతగా ఉండాలన్నారు. మైనర్ రిపేర్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా గురుకులాలకు నీటి సరఫరా జరగాలన్నారు. సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనంతో పాటు పరిశుభ్రత, టాయిలెట్ల నిర్వహణ బాగుండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఈవో వాసంతి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, పౌరసరఫరాల కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, వివిధ గురుకులాల అధికారులు పాల్గొన్నారు.



# దళిత బంధు నిధుల విడుదల విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని నిలదీయండి

### రాష్ట్ర మాజీ మంత్రివర్యులు కేటీఆర్ ను కలిసిన రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్ మరియు నాయకులు



*ములుగు, మార్చి 12, ప్రభాతవార్త :*

హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ శాసనసభ పక్ష నాయకులు గౌరవ కేసీఆర్ గారిని కలిసి రెండో విడత దళిత బంధు నిధుల విడుదలలో నిరక్ష్యం వహిస్తూ దళిత బిడ్డల జీవితాలతో చెలగాడమాడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో మరియు శాసనమండలిలో ప్రజావాణ ప్రతిపక్షంగా నిలదీసి దళిత బంధు నిధులు విడుదలయ్యే విధంగా చొరవ చూపాలని కోరిన రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్ మరియు వివిధ జిల్లాల నియోజకవర్గాల మండలాల నాయకులు కోరారు. గత 15 నెలలుగా దళిత బంధు నిధుల విడుదల కోసం అనేక ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం అరకొర స్పందనతో కాలయాపన చేస్తుండని అలాగే నిధులు విడుదల చేయకపోగా వారి మేనిఫెస్టోలో పెట్టిన అంబేద్కర్ అవయస్తం పథకాన్ని కూడా ఇంతవరకు ప్రారంభించలేదని దానిని కూడా శాసనసభలో ప్రస్తావించి అంబేద్కర్ పథకం ప్రారంభించే విధంగా అలాగే పెండింగ్లో ఉన్న రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని గౌరవ కేటీఆర్ గారిని రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోకిల మహేష్ గారు కోరారు. దళిత బంధు ఉద్యమానికి పూర్తిస్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా సహకరిస్తామని అలాగే శాసనసభ శాసనమండలిలో దళిత బంధు నిధుల విడుదల విషయంలో అధికార పార్టీని నిలదీస్తామని హామీ ఇచ్చిన గౌరవ మాజీ మంత్రి కేటీఆర్ గారికి శాసనమండలి ప్రధాన ప్రతిపక్ష నాయకులు గౌరవ మధుసూదనాచారి గారికి ఉద్యమానికి తోడ్పాటును అందిస్తా అని తెలిపిన మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ గారికి పేరుపేరునా నా తరఫున మరియు రాష్ట్ర కమిటీ తరఫున వివిధ జిల్లాల నియోజకవర్గాల మండలాల దళిత బంధు నాయకుల తరఫున ముఖ్యంగా రెండో విడత దళిత బంధు బాధితుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి నాయకులు కందుల లక్ష్మయ్య బడుపుల శంకర్ బచ్చలకూరి ఓదేలు తోగరు అశోక్ జాన పట్ల సంపత్ జన్ను సుమన్ మహేష్ విద్యాసాగర్ బత్తుల విజయ్ వేమునూరు జక్కయ్య వివిధ జిల్లాల నియోజకవర్గం పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్ట్ లో వంట కార్మికుల వేతనాల అంశం లేకపోవడం అన్యాయం

### ఏఐటియుసి



**ములుగు, మార్చి 12, ప్రభాతవార్త** :, పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహిస్తున్న విధానం పై అధ్యయనం చేసే విషయంలో గౌరవ నీయులు ఆకునూరి మురళి విశ్రాంత ఐఎఎస్ అధికారి గారిని చైర్మన్ గా వేసిన సందర్భంలో వారు పాఠశాలలను వంట కార్మికుల పరిస్థితులను అధ్యయనం చేసి ప్రభుత్వానికి ఒక రిపోర్టు అంధచేయడం జరిగినది. అనే విషయాన్ని పత్రికల ద్వారా తెలుసుకున్న సందర్భంలో అందులో వంట కార్మికుల వేతనాల విషయం లేకపోవడం వల్ల వంట కార్మికులు ఆందోళన చెందుతున్నారు అని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు కనుక విద్యా కమీషన్ చైర్మన్ గారు మరొక సారి పరిశీలనచేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ 10 వేల వేతనం విషయం తో పాటు మెనూ చార్జీల విషయంలో కూడా మరొక సారి పరిశీలనచేసి ప్రతీ విద్యార్థికి రూ 25 చెల్లించే విధంగా, వంట బిల్లుల కూడా సకాలంలో అందించే విధంగా ప్రభుత్వానికి సూచనలు సలహాలు అందచేయాలని కోరారు ప్రస్తుతం అందచేసిన రిపోర్ట్ లో మెనూ చార్జీల పెంపు విషయం కూడా సరిపోయే విధంగా లేదు అన్నారు. కనుక చైర్మన్ గారు కమీషన్ సభ్యులు అందరూ వంట కార్మికులకు న్యాయం జరిగే విధంగా క్రుషి చేయవలసినదిగా కోరారు.

## త్రాగునీటి, విద్యుత్ సమస్య పరిష్కరించలని కలెక్టర్‌కి ఆదివాసీ గిరిజన సంఘం వినతి



*వాజేడు ప్రభాతవార్త*

వాజేడు మండలం కేంద్ర సమీపంలో గల మండపాక ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్న గుడిసె వాసులకి త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కి వినతి పత్రం అందజేశారు. గత సంవత్స రన్నర కాలం నుంచి గుడిసె వాసులు త్రాగునీరు, కరెంటు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు, చెలిమ నీరే ఆధారంగా వాళ్ళు బ్రతుకుతున్నారని, వేసవి కాలం రావటంతో ఎండలు ఎక్కువై చెలిమ నీరు కూడా దొరకక తీవ్రమైన ఇబ్బందులకు గురౌతున్నారని, వెంటనే త్రాగు నీరు, విద్యుత్ సమస్య లు పరిష్కారించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెజ్జరీ దామోదర్ కోరారు. సమస్యల పై కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులను పంపించి పరిశీలిస్తాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు కుర్సం ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యురాలు శాంత కుమారి , పూనెం కృష్ణబాబు పాల్గొన్నారు .

## వాలీబాల్ క్రీడలు ప్రారంభం.

**వాజేడు ప్రభాతవార్త** వాజేడు మండలం ఘనపురం గ్రామంలో సమ్మక్క సార్లమ్మ జాతర సందర్భంగా నాలుగు మండలాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో మార్చి 12 13 తేదీలలో నిర్వహించబడే వాలీబాల్ టోర్న మెంట్ను బుధవారం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జజ్జరి దామోదర్ రావు రిబ్బన్ కటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఏజెన్సీ లో క్రీడా కారులను ప్రోత్సాహించడం లో భాగం గారు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కుర్సం ప్రవీణ్, శాంతకుమారి, పూనెం కృష్ణ బాబు, నిర్వహణ కమిటీ సభ్యులు ఎట్టి పవన్, బొగ్గం బాబు, చేప అర్జున్, ఎట్టి శివ, పీడీ బొత్స నర్సింహా మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## దామెర వాయి నుంచి మంగపేటకు రోడ్డేది,,,?

**.తాడ్వాయిప్రభాతవార్త(మార్చి12)**మారుమూల గ్రామాలకు రోడ్లనిర్మించి రవాణా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం పదేపదే చెబుతుంది. కాని సంబందిత శాఖ అధికారులు మాత్రం పట్టించు కోవడం లేదనె ఆరోపనలు వర్తున్నాయి. మండలంలోని దామెరవాయి నుంచికొత్తూరు, కోమటిపెల్లి మంగపేటకు సరైన రోడ్డులేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. అనునిత్యం కాటాపురం మీదుగా ఖమ్మంజిల్లాలోని కరకగూడెం, అనంతారం, గొల్లగూడెం, చొప్పాలు, ములుగు జిల్లాలోని పలు మండలాలకు చెందిన గ్రామాల ప్రజలు కొత్తూరూ కోమటిపెల్లి, మంగపేటకు ప్రయనిస్తున్నారు. రోడ్డుపై గుంతలు పడ్డాయి. కంకర రాళ్లుతేలాయి నరకప్రాయంగా మారింది. ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఈరోడ్డుపరిస్తితిని పరశీలించాలని కోరు తున్నారు. ఎన్నో ఏండ్లుగా ఈరోడ్డును పాలకులు, మంత్రులు పట్టించు కోలేదు. నిత్యంప్రయణికుల రద్దీతో ఉంటుంది. దామెరవాయి నుంచి కొత్తూరు దాక 5 కిలోమీటర్లు రోడ్డుపనులు నిలిచిపోయాయి. ఈబిట్ రోడ్డును బాగు చేసినట్లు యితె ప్రయణికులకు సౌకర్యంగా ఉంటుంది. రోడ్డు సౌకర్యం లేక వాహనాలు వెల్లడం లేదని, ప్రయణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుబాగా లేక తాడ్వాయి మీదనుంచి చుట్టుతిరిగి పోతున్నామని ప్రయణికులు అంటున్నారు. అయిదు కిలోమీటర్లు రోడ్డును పట్టించుకోని బాగు చేసినట్లుయిచె, అనేక గ్రామాల సైతులకు వీలు కలుగు తుందంటున్నారు .

# ములుగు వార్త

## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ను కలిసిన టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు పోలు రాజు

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ కు కృతజ్ఞతలు



**ములుగు, మార్చి 12, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారు ములుగు జిల్లా పర్యటన సందర్భంగా టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ పో గాలురాజు గారి ఆధ్వర్యంలో గవర్నర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీమతి మేడి చైతన్య, శ్రీ టి. ప్రదీప్ ఉపాధ్యక్షులు, శ్రీమతి పి .శ్రీవాణి జాయింట్ సెక్రెటరీ మరియు అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎనగందుల సునీత మరియు పంచాయతీ సెక్రటరీల ఫోరం అధ్యక్షులు శ్రీ పిట్టల రవి గారు పాల్గొన్నారు. కాగా ఈ సందర్భంగా పోలురాజు మాట్లాడుతూ తాము కోరగానే జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్పందించి వెంటనే మాకు గవర్నర్ ను కలిసేందుకు అనుమతించినందుకు ఆయనకు సంఘపక్షనా కృతజ్ఞత తెలియజేస్తున్నట్లు పోలు రాజు పేర్కొన్నారు.

## బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి

### పసర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** బుధవారం సిపిఎం పార్టీ పసర గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పసరలో బస్టాండ్ నిర్మించాలని, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిట్టిబాబు, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, 163 వ జాతీయ రహదారి పక్కన ప్రభుత్వ భూమిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బస్టాండ్ నిర్మించాలని నినాదాలు చేశారు అనంతరం సత్తిబాబు మల్లారెడ్డి మాట్లాడుతూ, పసర గ్రామం 50 గ్రామాలకు కేంద్రంగా ఉందని అన్నారు . మారుమూల గ్రామాల ప్రజలకు బస్టాండ్ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణికులు బస్టాండు లేకపోవడంతో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రోడ్డుపై గంటల తరబడి నిలబడాల్సి వస్తుందని అన్నారు. ఈ మధ్యకాలంలో లక్నవరం మేడారం మల్లూరు పర్యాటక కేంద్రాలకు ప్రయాణికుల రాకపోకలు బాగా పెరిగాయని అన్నారు . గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రయాణికుల సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్క చొరవ తీసుకొని బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారి పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు మండల కమిటీ సభ్యులు అంబాల మురళి, ఖ్యాతం సూర్యనారాయణ ,పిట్టల అరుణ్, సిరిపల్లి జీవన్, ,మంచాల కవిత, కందుల రాజేశ్వరి, శాఖ కార్యదర్శి జిట్టబోయిన రమేష్, శ్రీరామోజు సువర్ణ, గొర్ల శ్రీనివాస్, సంకినేని రాజేశ్వరి, సుష్మ, స్రవంతి, అచ్చమ్మ, కైక ,ఉదయ్, ప్రేమ్, ప్రభాకర్, మొగిలి ,తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** ములుగు జిల్లాలో గత కొద్ది రోజులుగా పేద,అమాయకపు ఆదివాసి, గిరిజన రైతులను లక్ష్యంగా చేసుకుని దళారులు నకిలీ,పూర్తిస్థాయిలో సేద్యం కానీ దిగుబడి రాని విత్తనాలు రైతులకు ఇచ్చి అనేక రూపాయల పెట్టుబడులు పెట్టించి రైతులను మోసం చేసి ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్న దళారువస్థలను మరియు వారికి వత్తాసు పలుకుతున్న వారి పైన కఠిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గోవిందరావు పేట మండల అధ్యక్షులు నరసింహా నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో మారుమూల ప్రాంతాలలో వరి పంట తరువాత ఆ స్థాయిలో ఎన్నో వందల ఎకరాలను మొక్కజొన్న పంటను రైతులు సాగు చేసుకుంటున్నారు. సాగునీరు, పెట్టుబడి తక్కువగా ఉంటుందని రైతులు మొక్కజొన్న పంటను మారుమూల ప్రాంతాలలో ఎక్కువగా పండిస్తుంటారు దీనిని అదునుగా చేసుకొని దళారులు చీకటి ఒప్పందం కుదుర్చు కున్ని కొన్ని మల్టీ నేషనల్ కంపెనీల యొక్క విత్తనాలను దిగుబడి రాగానే ఎక్కువ ధర పలుకుతాయని అంతర్జాతీయ మార్కెట్లో రేటు ఎక్కువగా ఉంటుందని స్వయంగా కంపెనీలే వచ్చి రైతుల దగ్గర పంట కొనుగోలు చేస్తుందని అమాయక ఆదివాసి,గిరిజన రైతులను లక్ష్యంగా చేసుకొని దళారులు నకిలీ,విత్తన ఉత్పత్తి లేని దిగుబడి సరిగా లేని విత్తనాలు రైతులకు మాయమాటలు చెప్పి ఇచ్చి పంట సాగు చేసి



రైతులను ఆర్థికంగా పెట్టుబడి పెట్టించి రైతులకు నట్టేట ముంచే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు.ఆర్గనైజర్లు ఏజెన్సీ ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా దళారులు రైతులకు పలు రకాల కంపెనీల విత్తనాలు అందజేస్తున్నారో వారి కంపెనీ యొక్క వివరాలు రైతులకు చెప్పకుండా ఏజెంట్లు దళారులు రైతులకు విత్తనాలు ఇచ్చి పంట చేతికి వచ్చినంక రైతులకు తెలియకుండా సంబంధించిన కంపెనీ లకు అధిక ధరలకు అమ్ముకొని రైతులను మోసం చేస్తూ సొమ్ము చేసుకుని లాభాలు అర్జించుకుంటున్నాయి.మరి కొంతమంది రైతులు దళారులు ఇచ్చిన నకిలీ,ప్రాచుర్యంలో లేని విత్తనాలు సేద్యం చేసి పంట దిగుబడి రాక ఆర్థికంగా నష్టపోయి దళారి వ్యవస్థ మోసంలో వారి యొక్క పరిస్థితి నానాటికి దిగజారిపోయి రైతు కూలీలుగా వారి పొలంలోనే మారిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. పెట్టిన పెట్టుబడి కూడా వెళ్ళక దళారుల ఉచ్చులో పడి రైతులు మోసపోయి అంత కాకుండా రైతులు ఇదేంటి పరిస్థితి అని అడిగితే రైతుల పైన దౌర్జన్యాలకు బెదిరింపులకు పాల్పడే అటువంటి పరిస్థితులు ఉన్నాయి అని అన్నారు. కనుక ఇప్పటికైనా ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలలో జిల్లా వ్యవసాయ శాఖ అది ,కారులను పంపించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి మొక్కజొన్న వేసిన రైతుల దగ్గరికి వెళ్లి వివరాలు తీసుకొని ఏ ఏ కంపెనీల విత్తనాలు ఆర్గనైజర్ల వివరాలు పూర్తిగా స్వీకరించి ప్రభుత్వానికి వెంటనే నివేదిక సమర్పించాలని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థికంగా నష్టపోయిన రైతులను ఆదుకొని ఏ ఏ కంపెనీల విత్తనాలు వల్ల రైతులు నష్టపోయారు ఆ కంపెనీల పైన కఠిన చర్యలు తీసుకొని రాబోయే రోజులలో మరే రైతు కూడా నష్టపోకుండా ఆ కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టి సంబంధించిన ఆర్గనైజర్లు వ్యక్తులపైన క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. అంతేకాకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి ఏజెన్సీ ప్రాంతాలలో రైతులు పండించే అన్ని పంటల మీద వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటి కప్పుడు అన్ని విషయాలు తెలుసుకుంటూ రైతులు పండించే పంటల విషయాలలో రైతులకు పూర్తిస్థాయి అవగాహన కార్యక్రమాలు అన్ని విషయాలు రైతులకు తెలియజేస్తూ రైతులు ఆర్థికంగా,సామాజికంగా నష్టపోకుండా చేయాలని ప్రధాన ప్రతిపక్ష పార్టీగా రైతుల తరఫున ప్రభుత్వాన్ని ఇటువైపు వ్యవసాయ శాఖ అధికారులను కోరారు.ఈ కార్య క్రమంలో గోవిందా రావు పేట మండల అధ్యక్షులు లాకవత్ నరసింహా నాయక్,చల్వాయి గ్రామ పార్టీ అధ్యక్షులు నాం పూర్ణ చందర్,మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య, శ్రీనివాస్, జ్యోతి, రఘు, బొల్లం ప్రసాద్, భూరెడ్డిమధు, ఒడెలు, సంజీవ,

# గ్రామాలలో సమస్యలుంటే పరిష్కారానికి కృషి చేయాలి

**అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలి.**
**మండల స్థాయి అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**వాజేడు ప్రభాతవార్త** మండల కేంద్రంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయం తో ముందుకు సాగితే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని, గ్రామాలలో సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. బుధవారం వాజేడు మండల కేంద్రంలో ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను నిజమైన అర్హులను గుర్తించి అందజేయడానికి చోరువ చూపాలని, మండల కేంద్రాలలోని ఎంపీడీవో, ఎంపీవో కీలక పాత్ర పోషించాలని అన్నారు. వేసవికాలంలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా స్థానికంగా ఉన్న నీటి వనరులను వినియోగించుకోవాలని, అవసరమైన పక్షంలో వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకొని మంచి నీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను ఇప్పటికే సేకరించడం జరిగిందని, నష్టపోయిన రైతులకు ఆయా విత్తన కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు. నష్టపోయిన రైతుల వివరాలను మండల వ్యవసాయ కార్యాలయంలో రెవెన్యూ కార్యా



లయంలో సూచిక బోర్లపై పేర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, నష్టపోయిన రైతు పేరు లేని పక్షంలో గురువారం లోగా పేరు నమోదు చేయించు కోవాలని అన్నారు. మండలంలో అధికారులు విధుల పట్ల నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఆయా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, అన్ని పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి.ఈ పులుసం నాగేశ్వర రావు, ఎ.డి ఆకిటి స్వామిరెడ్డి, ఏఈ అర్షద్ అహ్మద్, జిల్లా వైద్యాధికారి గోపాలరావు, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి కోరం క్రాంతి కుమార్ వ్యవసాయ అధికారి ముంజ మహేష్,ఆర్ డబ్ల్యూ ఏ ఈ శైలజ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**వాజేడు ప్రభాత వార్త** వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని బుధవారం జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది హాజర్ రిజిస్టర్ పరిశీలించి సిబ్బంది ఇచ్చే సర్వీస్ గురించి అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి లో కాన్పులు ఎక్కువ చెయ్యాలని సూచించారు.క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి నెలసరి మందులు అందజేయాలని ఎండాకాలంలో వడ దెబ్బతో గురికాకుండా ముందు గా జాగ్రత్తలు తీసుకోవాలని ఆశ కార్యకర్తల దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్ అందుబాటులో ఉండాలని వలస కూలీలు వద్దకు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకోవాలని వైద్యాధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ కోరం డాక్టర్ క్రాంతి కుమార్, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ రాహిల్, డాక్టర్ మధుకర్, డాక్టర్ యోషిత,తరుణ్ ఆసుపత్రి సిబ్బంది. వెంకటరమణ. కోటిరెడ్డి. అనూష. భాగ్యలక్ష్మి. మానశిరీష. లఖాన్ తదితరులు పాల్గొన్నారు





# ఏటూర్‌నాగారం వార్త

# గొత్తి కోయగూడెం ప్రజలకు వేసవిలో జాగ్రత్తలపై అవగాహనా కార్యక్రమం..

*ఏటూరునాగారం రూరల్,మార్చి 12, ప్రభాతవార్త :*



కొండాయి గ్రామపంచాయతీ పరిధిలో ని గొత్తి కోయగూడెంలో ప్రజలు వేసవి కాలంలో అప్రమత్తంగా ఉండాలని కొండాయి వైద్యాధికారి హెచ్ ప్రణీత్ కుమార్ అన్నారు.ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. గొత్తి కోయగూడెంలో ఉన్న గర్భిణీలు, బాలింతలకు పరీక్షలు నిర్వహించి మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్ లు అందజేశారు. ఎండలో బయట తిరగకూడదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సమ్మక్క, ఆశాలు లక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కుంభకోణంపై కదలని అధికారులు,,,?

**అగ్రికల్చర్ అధికారులకు రైతుల వినతిపత్రం,**
**గ్రామాలకు వెల్లిపంటను చూడని అధికారులు,**
**సర్వేచేయమని కలెక్టర్ ఆదేశించిన కదలని వైనం**



**తాడ్వాయి ప్రభాతవార్త(12మార్చి)** మొక్కజొన్న పంటసాగులో నకీలి జరిగి కుంభకోణం చేశరని రైతులు ఆరోపించారు. వెలుగులోకి వచ్చింది. ములుగుజిల్లాలోని తాడ్వాయిమండలం నర్సాపురం కాటాపురం దామెరవాయి, గ్రామాలలో వెలుగులోకి వచ్చింది కంకులకు గింజలులేవు కంకులే ఉన్నాయి. నకీలీవిత్తనాలని తేలింది. నష్టపరిహారం ఇస్తామని చెప్పిన బాండ్ మొక్కజొన్న ఆర్గనైజర్లు ఉడాయించారు పోలీసు స్టేషన్ సంప్రదించారు. ఆర్గనైజర్ ను ఎస్సై పిలిపించి మాట్లాడితె నలుగురు రైతులకు బాండ్ పేపర్ రాసి ఇచ్చారు. అదేవిదంగా అగ్రికల్చర్ ఏ ఈ ఓ ను సంప్రదించి.వినతిపత్రం సమర్పించారు. మొక్కజొన్న ఎకరానికి 5 టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు. ఆదిగుబడి కాదుకథా దిగుబడి రాలేదు పంటరాకపోతె ఎకరానికి డెబ్భైవేలు చెల్లిస్తామన్నారు. అదికూడ ఇవ్వలేదు ఆర్గనైజర్ ఉడాయించాడు. ఈవిషయం కలెక్టర్ దృష్టికి పోయింది. మొక్కజొన్న పంటవేసిన గ్రామాలను సందర్శించి నివేదికి ఇవ్వాలని ఆదేశించారు. కాని మ్డండల వ్యవసాయ అదికారులు పట్టించుకోలేదు. ఈవిషయం పై కాటాపురం రైతులు మండల కేంద్రానికి వెల్లారు. సమస్యలతొ కూడినవినత్తి పత్రం ఇచ్చినట్లు కోడిసతీష్, ఎం డి సాజిత్ ఖాన్ ,మణికంఠ, ఆశోక్ రెడ్డి, పూనెం కృష్ణ, తెలిపారు. కలెక్టర్ దృష్టికి తీసుకెల్లి సమస్యను పసిస్కాసం అయ్యేవిదంగా చూడాలని ఏ ఈ ఓ నుకోరారు. ఆల్ రెడీ కలెక్టర్ దృష్టికి ప,యింది కలెక్టర్ ఈవిషయంపై వ్యవసాయ అదుకారులకు చెప్పింపారని తెలిపారు.మరొక దపాకూడ చూడమని కోరినట్లు నిర్లక్షంచేస్తె అధికారుల తీరుపై తామె పిర్యాదుచేస్తామన్నారు. ఒక్కొక్కరైతు పెట్టుబడి కింద లక్ష నుంచిమూడులక్షల దాకఖర్చు చేశామన్నారు. బారీ ఎత్తున కంపెని నిర్వహకులు ఆర్గనైజర్లు కుంభకోణానికి పాల్పడ్డారన్నారు. కలెక్టర్ కూడకంపెనీ యజమానులతొ మాట్లాడినట్లు తెల్సిందన్నారు.

## మిషన్ భగీరథ పైపులైన్ లీక్‌వృధాగా పోతున్న నీరుపట్టించుకోని అధికారులు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మిషన్ భగీరథ ఇంటింటికీ తాగునీటి సరఫరా పథకం అధికారుల నిరక్ష్యంతో నీరుగారుతోంది. మిషన్ భగీరథ తాగునీటి పథకం నిర్వహణ కొంతకాలంగా అస్తవ్యస్తంగా మారింది. పైపులైన్ల లీకేజీలతో మిషన్ భగీరథ నీరంతా వృథాగా పోతున్నది. దీంతో గ్రామాల్లో పైపు లైన్లు, గేట్ వాల్వ్ వద్ద లీకేజీలు ఏర్పడి తాగునీరు వృథాగా పారడంతోపాటు కలుషితం అవుతున్నాయి. రానున్న వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నిరంతరం పర్యవేక్షించాల్సిన అధికారులు గ్రామాల్లో నెలకొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో విఫలమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో ఎక్కడ చూసినా మిషన్ భగీరథ పైపు లికేజీతో దర్శనమిస్తున్నాయి. తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముందు మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో నీరు వృథాగా పోతోంది. ఒక పక్క ఎండలు రోజురోజుకు ముదురుతున్నాయి. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో నీటి ఎద్దటి ఏర్పడింది. మరికొన్ని చోట్ల పంచాయతీ సిబ్బంది, వాటర్ మెన్ నిరక్ష్యంతో తాగునీరు వృథాగా పోతోంది. కొన్ని కాలనీల్లో నీళ్లు సరిగ్గా రావట్లేదని, నాలుగు రోజులకు ఒకసారి నల్లాలు వస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ పైపు లికేజీ సమస్యపై సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పైపులైన్ మరమ్మతు చేసి నీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## డి ఆర్ సి సి కేంద్రం సామర్థ్యాన్ని పెంచాలి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**హనుమకొండ బాల సముద్రంలోని కాంపోస్ట్ యార్డులో ఆకస్మిక తనిఖీ....**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్ (డి ఆర్ సి సి)యందు పొడి చెత్త సామర్థ్యాన్ని పెంచాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. హనుమకొండ లోని బాల సముద్రం లో గల కాంపోస్ట్ యార్డు లో బుధవారం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి డి ఆర్ సి సి కేంద్రం తో పాటు కంపోస్టు యూనిట్, వర్మి కంపోస్టు తయారీ ప్రాంతం కోకా పిట్ యూనిట్ ను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డి ఆర్ సి సి కేంద్రానికి ప్రతిరోజు ఒక టన్ను పొడి చెత్త చేరేలా చర్యలు తీసుకోవాలని స్వచ్ఛ ఆటో దారులు పొడి చెత్తను తప్పనిసరిగా అందజేయాలని నిర్వహిస్తున్న రిజిస్టర్ ను కమిషనర్ పరిశీలించారు. తడి చెత్త ను కంపోస్టు ఎరువుగా మార్చాలని అనంతరం వర్మి కంపోస్టు ఎరువు తయారు చేసే ప్రాంతం లో పర్యటించి ఎరువు తయారి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. కోకా పిట్ యూనిట్ ను పరిశీలించి ప్రతి రోజూ ఉత్పత్తి అయ్యే కొబ్బరి ఉత్పత్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ లు అనిల్ సంపత్ రెడ్డి వావ్ ప్రతినిధి పవన్ పాల్గొన్నారు.




## ఎం జి ఎన్ అరె ఈ జి ఎస్ స్పెషల్ గ్రాండ్ నిధులు విడుదల.

**ప్రారంభించిన బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్**

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలములోని గోపాల్ పూర్ గ్రామములో లీబివిళినిబిళీ స్పెషల్ గ్రాండ్స్ నిధుల నుండి కొత్త సీసీ రోడ్డు నిర్మాణానికి భారతీయ జనతా



పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ గారు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లా అధ్యక్షులకు పేరు పేరునా ఋణపడి ఉంటామని ఈ సంధర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య.వెంకటేష్ యాదవ్. చిదురాల వెంకటేష్. ప్రణయ్.అజయ్ శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల పరామర్శ

**హాజరైన జాక్ చైర్మన్ డ్యాగాల సారయ్య**

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలంలోని దామెర గ్రామ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాతూరి చంద్రమోళి కుటుంబ సభ్యుల తల్లిసాతూరి పాపవ్వ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేసిన రి.తి.ది చైర్మన్ డ్యాగల సారయ్య వారితోపాటు మండల అధ్యక్షులు పిట్టల మహేందర్ రాష్ట్ర నాయకులు గొల్లె.మహేందర్ ఎల్తూరి స్వామి బొంకూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు



## ఎస్సీ వర్గీకరణ కాకముందే నోటిఫికేషన్‌లు విడుదల చేయడం సరికాదు

పర్వతగిరి, మార్చి 12, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత కాకముందే గ్రూప్-1, గ్రూడప్-2, గ్రూప్-3 ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడం చట్టవ్యతిరేకమని ఎంఆర్పిఎస్,



ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ అన్నారు. బుదవారం పర్వతగిరి మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రిలే నిరాహార దీక్షలు జిల్లా ధర్మయ్య మాదిగ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరిత గతిన ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని, ఆ తర్వాతనే ఉద్యోగ నోటిఫికేషన్‌లు విడుదల చేయాలని, ప్రభుత్వ దోరణితో ఎస్సీ నిరుద్యోగులు తీవ్ర నిరాషకు గురవుతున్నారని వారన్నారు. వెంటనే ప్రభుత్వం నోటిఫికేషన్ ప్రక్రియను నిలిపి వేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీనియర్ ఎంఆర్పిఎస్ నాయకులు బొట్ల కనకరాజు, ఐక్య సంఘం మండల అధ్యక్షులు బొట్ల భాస్కర్, జిల్లా అనిల్, చిన్నపెల్లి వెంకన్న, పసుల హరిప్రసాద్, చల్ల రాజు, శ్రీకాంత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## మాజి సర్పంచ్ ల ముందస్తు అరెస్టు

తరిగొప్పుల, మార్చి 12, ప్రభాతవార్త;

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పెండింగ్ బిల్లులు అందని మాజీ సర్పంచులు తలపెట్టిన చలో అసెంబ్లీ సందర్భంగా ముందస్తు అరెస్టులు చేపించడం ప్రభుత్వానికి తగదని మాజీ సర్పంచ్లు బుధవారం అన్నారు. మండలంలోని పలువురు మాజీ సర్పంచులను ముందస్తు అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ వారు మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలు కష్టపడి డబ్బులు వెచ్చించి గ్రామాల అభివృద్ధికై పాటు పడ్డామని, తమ సమస్యలు పరిష్కరించకుండా అక్రమ అరెస్టులు చేపించడం ప్రభుత్వ కక్ష్య సాధింపు చర్యలో భాగమేనని, ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.




## మండల అధ్యక్షులుగా పొనుగంట్టి అశోక్ రావు......

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల సమావేశానికి తండ మొండయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఊట్కూరి రాములు రైతు సంఘం అనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేసే అంతవరకు పోరాటం ఆగదని అన్నారు రెండు లక్షలకు పైగా రుణాలు తీసుకున్న వారికి కూడా రుణమాఫీ చేసి రైతన్న ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని అన్నారు అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షుడుగా పొన్నగంటి అశోకరావు ప్రధాన కార్యదర్శి గొట్టేముక్కుల మనోహరావు కోశాధికారి కుక్కల చంద్రమోళి కార్యవర్గ సభ్యులుగా కర్రే రాజు మల్లయ్య పానుగంటి రాజిరెడ్డి మొదలగువారిని కమిటీ సభ్యులుగా ఉన్నారు....

## వాగ్దేవి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

నగరంలోని బొల్లికుంట వాగ్దేవి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ లోని కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎస్ఐ) విద్యార్థి విభాగం అండ్ సైబర్ క్రైమ్ కమిషనరేట్ వరంగల్ సంయుక్తంగా బుధవారం సైబర్ క్రైమ్ అవగాహన సెమినార్ ను నిర్వహించారు. ఈ సెమినార్ సైబర్ నేరాల పెరుగుదల, డిజిటల్ భద్రత, వాటి ప్రభావాలపై అవగాహన పెంచడం




లక్ష్యంగా ఏర్పాటు చేయబడింది. ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డిఎస్పి), సైబర్ క్రైమ్ అండ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్ఓ) కూజా విజయ్ కుమార్ సైబర్ నేరాల ప్రమాదాలు, రక్షణ చర్యలు, న్యాయపరమైన అంశాలపై విలువైన సమాచారం అందించారు. ఈ సెమినార్ లో సైబర్ నేరాల అవగాహన, సైబర్ భద్రతా చట్టాలు, సైబర్ భద్రతా జాగ్రత్తలు, నిజ జీవిత సంఘటనలు, ప్రశ్నోత్తర సెషన్ నిర్వహించారు. ఈ సెషన్‌లో సైబర్ వారియర్ పోలీస్ కానిస్టేబుల్ ఒకరు సైబర్ నేరాల వ్యాప్తి, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పోలీస్ విభాగం చేపడుతున్న ప్రత్యేక చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ డా. కె ప్రకాష్ మాట్లాడుతూ,మ కళాశాలలో మహిళలు, విద్యార్థినుల సమస్యల సత్వర పరిష్కారం కోసం, వారి భద్రతకోసం ప్రత్యేకంగా ఉమెన్స్ సెల్ నిరంతరం పనిచేస్తోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, విద్యార్థులను సురక్షితమైన డిజిటల్ వాతావరణం వైపు దారిచూపేందుకు కృషి చేస్తామని, సైబర్ భద్రత ప్రాముఖ్యత పై తన సందేశాన్ని అందించారు. ఈకార్యక్రమంలో డా. ఆయేషా భాను (హెచ్.ఓ.డి), డా. ఎన్ సత్యవతి (హెచ్.ఓ.డి), డా. తన్వీర్ జహాన్ (హెచ్.ఓ.డి), కోఆర్డినేటర్లు పల్లవి, మహేశ్వరి, డీన్ శశిధర్, వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

జనగామ వార్త

# పక్కాగా సీఎం పర్యటన ఏర్పాట్లు

**సభా స్థలిని పరిశీలించిన**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*ప్రభుత్వవార్తా ప్రతినిధి, జనగామ:*



ఈ నెల 16న ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో... బుధవారం ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి శివారులో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఆర్డీఓలు వెంకన్న, గోపీరామ్, సంబంధిత అధికారులతో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి పర్యవేక్షి ంచారు. ముందుగా హెలీప్యాడ్, సభా స్థలికి సంబంధించిన మ్యాప్ ను పరిశీలించి, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులకు ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దిశానిర్దేశం చేశారు. అనంతరం హెలిప్యాడ్, సభను ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించి, పలు సూచనలు జారీ చేశారు. డయాస్, పోడియమ్స్, రైలింగ్ లను, పార్కింగ్ స్థలం వద్ద, సభా ప్రాంగణానికి కొంచెం దూరంలో తాగునీటి సౌకర్యం, అలాగే నీడ కోసం షామియానాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలు సరిపడా, ముందస్తు జాగ్రత్తలో భాగంగా అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కే సీ ఆర్ నూ కలిసిన మనోజ్ రెడ్డి

*చిల్పూర్, మార్చి 12 ప్రభావత వార్త:*



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామనికి చేదినబియర్స్ పార్టీ నియోజకవర్గ కోన్డేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, ఈ రోజు హైదరాబాద్ లో ని బియర్స్ పార్టీ మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశకర్ వారి నివాసం లో, మర్యాద పూర్వకంగా పుష్ప గ్నుచ్ఛ ఇచ్చి నియోజకవర్గ విషయాలు తెలిపారు. స్టేషన్ ఘన్పూర్ కు బై ఎలక్షన్స్ వస్తే నియోజకవర్గం లో ఎగిరేది బీఆర్ఎస్ జెండా అని మనోజ్ రెడ్డి తెలిపారు.

## రైతు రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలం

*రఘునాథపల్లి మార్చ్ , 12 ప్రభాతవార్త :*



రైతులకు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సిపిఐ పార్టీ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న ఆరోపించారు. మండలంలోని కోడూరు గ్రామంలో బుధవారం దామెర అబ్బయ్య అధ్యక్షతన సిపిఐ మహాసభ జరుగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న పాల్గొని మాట్లాడుతూ...... కోడూరు గ్రామంలో సిసి రోడ్లు, మురికి కాలువలు, వాటర్ ట్యాంక్ శిదిలావస్థకు చేరడమే కాకుండా, కరెంటు సరిగ్గా లేక గ్రామంలో తాగునీరు సరిగ్గా రాక ప్రజలు ఇబ్బందులు పడుతూన్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన పట్ల అధికారులు దృష్టి సారించాలని అయన కోరారు. గ్రామంలోని రైతులకు రైతుబంధు పూర్తిగా అమలు జరుగలేదన్నారు. రైతులు రైతుబంధు కొరకు వ్యవసాయ అధికారుల చుట్టూ, బ్యాంక్ అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడంతో, రైతులు ఎవరికీ చెప్పుకోవాలో తెలియక రైతులు ఇబ్బందులకు గురవు తున్నారని అయన అన్నారు. వెంటనే దీనిపై అధికారులు స్పందించి రైతుల సమస్యను పరిష్కారించాలన్నారు. అనంత రం కోడూరు గ్రామంలో సిపిఐ పార్టీ నూతన కమిటీ వేయడం జరిగింది. సిపిఐ గ్రామ కార్యద ర్శిగా దామెర రాంచందర్, సహా య కార్యదర్శిగా జూకంటి రాంచం దర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి, పార్టీ నాయకులు గొరిగి సోమయ్య, మణికంఠ సోమయ్య, చిట్యాల రామచందర్, దాసరి కరుణాకర్, దాసరి రమేష్, కల్లపల్లి యాదగిరి, జూకంటి అంజయ్య, లచ్చుమ్మ, ఎల్లమ్మ, పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

*తరిగొప్పుల, మార్చి 12, ప్రభాతవార్త;*



విద్యార్థి భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మాణం అవుతుందని, శ్రద్ధగా విద్య అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి అన్నారు. మండల పరిధిలోని సోలిపురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎన్. రాములు ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఇందులో విద్యార్థులు గాదెపాక రాజ్ కుమార్ హెచ్ఎం, చిలివేరు హన్సిక డిఈఓ, నందన బోయిన శ్రీనిధి ఎంఈఓ గా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ జానకి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో, కాకుండా ఇష్టంగా, కృషి, పట్టుదలతో చదివి, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు . కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ తరిగొప్పుల ప్రధానోపాధ్యాయుడు బానోతు రవీందర్, అమ్మ ఆదర్శ కమిటీ మెంబర్ వంగ సుజాత, మహాలక్ష్మి ్మ, అనూష, ఉపాధ్యాయులు సారంగపాణి, పద్మజా, పద్మావతి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఐక్యత చాటుకుందాం

**జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గంగిశెట్టి**

**ప్రమోద్ బచ్చన్నపేట మండల ఆర్యవైశ్య మహాసభ**

**కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం**

*బచ్చన్నపేట, మార్చి 12 ప్రభాతవార్త:*

ఆర్యవైశ్యులు సంఘటితంగా ముందుకు నడవాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొడవటూరు సిద్ధలగుట్ట శ్రీ వాసవి ని త్యాన్న సత్రంలో బుధవారం జిల్లా బు చ్చయ్య అధ్యక్షతన జరిగిన బచ్చన్న పేట మండల ఆర్యవైశ్య మహాసభ నూ తన కమిటీ ప్రమాణ స్వీకార మహో త్స వానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు కొత్తపల్లి రాజయ్య, ప్రధాన కార్యదర్శి పులిగిల్ల కనకయ్య, కోశాధికారి కాపర్తి హరిప్రసాద్, ముఖ్య సలహాదారులు జిల్లా బుచ్చయ్య,, గందె బాలకిషన్, జిల్లా శివకుమార్, పులిగిల్ల అంజయ్య, రామిని మదన్, శర్వీరాల లక్ష్మీ ్మనారాయణ, ఉపాధ్యక్షులు పిన్నా సురేందర్, పులిగిల్ల పూర్ణచందర్, పుసనాల రమేష్, బుస్సా ఉప్పలయ్య, జిల్లా రాజేశ్వర్, వీరమల్లయ్య, సహాయ కార్యదర్శి మొగులపల్లి వెంకన్న, దొంతుల అజయ్, దొంతుల రాజు, కొత్త శ్రీనివాస్, గౌతు సంతోష్, కందుకూరి శ్రీనివాస్, ఓరుగంటి వెంకటేశం, కాపర్తి జగదీశ్వర్, జిల్లా హరి కిషన్ తో పాటు 22 మంది కార్యవర్గ సభ్యులచే ప్రమా ణ స్వీకారం చేయించారు. అనంతరం ప్రమోద్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఐక్యత మన అభివృద్ధికి దోహదపడు తుందన్నారు. జిల్లాలో ఆర్యవైశ్య కుటుంబాల కు అండగా ఉంటామని, సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతం చేస్తామన్నారు. ప్రస్తుత నూతన మండల కమిటీ చురుకుగా పనిచేస్తూ మన ఉన్నతికి బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు జిల్లా రాజేశ్వర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు, కోశాధికారి బెజుగం బిక్షపతి, లయన్ రీజియన్ చైర్మన్ పడకండి రవీందర్, జోన్ చైర్మన్ మాశెట్టి వేణుగోపాల్, వాసవి ఉపాసకులు తెలంగాణ ధార్మిక సంస్థ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజ య్య స్వామి, జనగామ, సిద్దిపేట జిల్లా లకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు వంగపల్లి వెంకటేశం, దొంతుల చంద్రమౌళి, తడక లింగం, పోకల లింగయ్య,, పజ్జూరి జయహరి, మహంకాళి హరిచంద్ర గుప్తా, కొత్తపల్లి కాశీపతి ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## బీరప్పను దర్శించుకున్న జంగిటి విద్యనాథ్

*బచ్చన్నపేట, మార్చి12,ప్రభాతవార్త :*



బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్స వంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి బీరప్ప కామరాతి దేవుళ్ళ ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న ప్రజలను చల్లంగా చూడాలని ఆ దేవులకు ప్రత్యేక మొక్కులను చెల్లించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల మల్లేశం, సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కవిత రాజు, మార్కెట్ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి, జిల్లెల సిద్ధారెడ్డి, గిద్దల రమేష్, గుర్రపు బాలరాజు, రమేష్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్,ప్లేట్లు,గ్లాసుల వితరణ

*బచ్చన్నపేట, మార్చి12,ప్రభాతవార్త :*



రోటరీ క్లబ్ ఆఫ్ చేంజ్ మేకర్స్ సేవలు అభినందనీయం అని ఎంఈవో ఇర్రి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం రోటరీ క్లబ్ ఆఫ్ చేంజ్ మేకర్స్ హైదరాబాద్ వారిచే విద్యార్థులకు వాటర్ బాటిల్స్, ప్లేట్స్, గ్లాసుల వితరణ. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ చేంజ్ మేకర్స్ హైదరాబాద్ వారు బుధవారం రోజున వాటర్ బాటిల్స్, ప్లేట్స్ మరియు గ్లాసుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులుడాక్టర్ మీనాక్షి రెడ్డి, కార్యదర్శి భరత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్స రమూ వారి క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని దీనిలో భాగంగా ఈ పాఠశాలలో ఈ సంవత్స రము ప్లేట్స్ పంపిణీ కార్యక్రమము చేపట్టారని చెప్పారు అలాగే ప్రతివ్యక్తి కూడా సంపాదించిన దానిలో కొంత సమాజ సేవకై ఖర్చు చేయాలని, విద్యార్థులు కూడా సేవ భావాన్ని అలవరుచు కోవాలని ఆకాంక్షి ంచారు. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు కే మల్లారెడ్డి కృషివలన, వారి సూచన మేరకే ఈ పాఠశాలకు ప్లేట్స్ మరియు వాటర్ బాటిల్స్ ఇచ్చామని సంఘ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మల్లారెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులుడాక్టర్ మీనాక్షి రెడ్డి, కార్యదర్శి భరత్ రెడ్డి, ముఖ్య సలహాదారు డాక్టర్ ఆకుల శిరిష్ ,ఉపాధ్యాయులు పృథ్వీరాజ్, రామచంద్రం, నరసింహారెడ్డి, నిర్మల, రజిత, విజయలక్ష్మి ్మ, యాదగిరి పాల్గొన్నారు.

# వినియోగదారులు హక్కులపై చైతన్యవంతం కావాలి

నర్సంపేట, మార్చి 12, ప్రభాతవార్త

వినియోగదారులు తమ హక్కులపై చైతన్య వంతమై వాటిని వినియోగించుకోవాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల ఉపాధ్యక్షులు డా. ఠాకూర్‌రతన్‌సింగ్ అన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా స్థాయిలో అవగాహన చైతన్య వారోత్సవాలు జిల్లా సమాచార కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని బాలికల హైస్కూల్, మదర్స్‌ల్యాండ్ స్కూళ్లలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు కాంతరావు, రమేష్‌ల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వినియోగదారులకు 2019 వినియోగదారుల రక్షణ చట్టం బ్రహ్మాస్త్రంలాగా ఉపయోగపడుతున్నదని అన్నారు. డబ్బులు చెల్లించి వస్తువు గానీ సేవలు గాని పొందిన తర్వాత అసౌకర్యాలు గాని మోసాలు గాని నకిలీలు గాని కల్తీలుగాని ఉన్నట్లు గుర్తించిన తర్వాత కొన్న బిల్లు ఉంటే జిల్లా వినియోగదారుల కోర్టులో వినియోగదారులు



ఐదు లక్షల లోపు వరకు వస్తువులు లేదా సేవలపై ఒక్క పైసా ఖర్చు లేకుండా కేసు వేసి 90 నుండి 150 రోజులలో నష్టపరిహారం పొందవచ్చునని అన్నారు. భారతదేశంలో ఏ వస్తువైనా ఎక్కడనైనా కొన్నప్పటికి మనం ఉన్నచోటనే కన్స్యూసమర్ కోర్టులో కేసు వేసుకునే అవకాశం, ఆన్లైన్‌లోనే దరఖాస్తు చేసుకొని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులకు హాజరు అయ్యి పరిష్కారము పరిహారము పొందే అవకాశం ఉందన్నారు. వాట్సాప్ నెంబర్ 8800001915 నెంబర్ ద్వారా కూడా మన దరఖాస్తును ఫిర్యాదు చేసినచో వెంటనే పరిష్కార మార్గం ఉంటుందన్నారు. తర్వాత జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ మాట్లాడుతూ పక్కదారి పట్టించే అసత్యపు ప్రకటనలు సెలబ్రిటిలు గాని అమ్మకం దారులు గాని ఉత్పత్తిదారులు గాని చేసినట్లు రుజువులు ఉన్నచో వారందరికీ మొదటి సారి 10లక్షల జరిమానా రెండు సంవత్సరాల జైలు, రెండవసారి తిరిగి అదే తప్పు చేస్తే 50లక్షల జరిమానా, 5 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని అన్నారు. పరిష్కారం కోర్టు ద్వారా వద్దని అనుకుంటే ఇరు పార్టీల ఇష్టంతో మధ్యవర్తుల ద్వారా కూడా పరిష్కారం చేసుకునే అవకాశం కన్స్యూమర్ కోర్టు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారులు విజిలెన్ కమిటీ మెంబర్ నాగిని సారంగం, స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, స్వామి, కిరణ్, టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**- ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యత**

**- డిగ్రీ కళాశాల ప్రొఫేసర్ రాజు**

నల్లబెల్లి, మార్చి 12, ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి ఆట పాటలతో పాటు కష్టపడి ఇష్టంగా చదువుకొని సమాజంలోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నల్లబెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుత ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రొఫేసర్ గుగులోతు రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను అందజేసే కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ఏ. వసంత అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాగ్రి దాత ప్రొఫేసర్ గుగులోతు రాజు మాట్లాడుతూ విద్యార్థులు



ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా కష్టపడి ఇష్టంగా చదువుకొని నూటిని నూరు శాతం మార్కులు సాధించడంతో పాటు తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు విద్య నేర్పించిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పదవ తరగతి బాలబాలికలు రాభోయే పరీక్షల్లో జిపిఏ 10/10 ఉత్తీర్ణత సాధించినట్లయితే వారికి గోల్డ్‌మెడల్ అందజేస్తానని ఆయన హామి ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన అందరి బాధ్యతని అన్ని సౌకర్యాలతో కూడిన కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య, అర్హత అనుభవం అంకితభావం గల ఉపాధ్యాయులు ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి మంచి అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి ప్రభుత్వ పాఠశాలలను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాదారులకు అండగా నిలిస్తున్న ప్రభుత్వ అధికారులు

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, మార్చి 12, ప్రభాతవార్త

భూకబ్జాలను అక్రమాలను అరికట్టాల్సిన ప్రభుత్వ అధికారులు వారికి అండగా నిలుస్తున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట ప్రాంతంలో జరుగుతున్న సంఘటనలకు కాంగ్రెస్ ప్రభుత్వ నేతల భూకబ్జాలకు సహకారం అందిస్తున్న పోలీసు అధికారులు, సామాన్యుడికి న్యాయం అందించడం లేదు. తప్పుడు కేసులు పెడుతూ భయపెడుతున్నారు. పోలీస్ అధికారులు కొత్త సీపీ, డీసీపీ, కలెక్టర్ నర్సంపేట ప్రాంతంలో జరుగుతున్న సంఘటనల మీద ఒక రోజు సమీక్ష చెయ్యాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. భూకబ్జాదారులకు, రెవిన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారులు సహాయం చేయడంతోనే మంగళవారం జరిగిన రెండు సంఘటనలు వాటికి వారే బాధ్యత వహించాలని ఆ కబ్జాల భూమిలో రెవిన్యూ మున్సిపల్, పోలీస్ అధికారులు వాటా దారులే అని ఆరోపణ



చేశారు. కోర్టు తీర్పును కూడా పరిగణలోకి తీసుకోవవడం అంటే వారి పనితీరుకు నిదర్శనమన్నారు. 13 మార్చి వరకు స్టేటస్ కో ఉన్న కూడా ఎందుకు పట్టించుకోలేదు వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు క్లోజ్ చేస్తే పోలీస్ బారికేడ్ ఎలా పెడుతారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రభుత్వ భూమిలో ఉన్న వారికి క్రమబద్ధీకరించాలని అసెంబ్లీలో మాట్లాడారు. చాలాకాలం నుండి నర్సంపేటలో నివాసం ఉంటున్న పేద ప్రజల భూములపైన లోపాలను ఎత్తి చూపి భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్రజల పక్షాన నిలబడి వాటాద ఆరులు అయినా ప్రభుత్వ అధికారులపై చర్యలకు ప్రయత్నాలు చేయాలన్నారు. తప్పుడు కేసులు పెడుతూ కాలం గుడుపుతున్నారు. జాగ్రత్తగా ఉండండి. అభివృద్ధిపై దృష్టి పెట్టండని సచనలు చేస్తున్నాము. ప్రజలు కడా ఆలోచన చెయ్యాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు భూదందాలో అధికార కాంగ్రెస్ పార్టీ రెవిన్యూ, మున్సిపాలిటి అధికారులు సిండికేట్‌గా మారన్నారు. గిరిజన బిడ్డలను బాదలకు గురిచేస్తున్న పోలీసు అధికారులు జాగ్రత్త అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామసాన్వమి నాయక్, ఆర్ఎస్ఎస్ మాజీ డైరెక్టర్ రాయిడి నరేందర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, ఖానాపూర్ మాజీ ఎంపిపి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని న‌శ్రీనివాస్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ నాగెశెట్టి పద్మాప్రసాద్, బండి రమేష్,గోనే యువరాజు





# ఛలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరించిన జనసేన

నర్సంపేట, మార్చి 12, ప్రభాతవార్త



మార్చి 14న జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ ఛలో పిఠాపురం పోస్టర్‌ణి నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మేరుగు శివకోటియాదవ్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్ పిఠాపురంలో నిర్వహించే సభకు నర్సంపేట నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులుందరు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. జనసేన మండల నాయకులు ఓర్సు రాజేందర్; బొబ్బ పృథ్వీరాజ్, షేక్ హుస్సేన్, కొలువుల కార్తిక్, మాదారపు కృష్ణ, పోశాల కార్తిక్, టేకుల రవి, జనసైనికులు రాజశేఖర్, భార్గవ్, వంశీ, శశి, తదితరులు పాల్గొన్నారు.

# గురూజి డా.శ్రీనివాసరావు జన్మదినోత్సవం సందర్భంగా రక్తదానం

నర్సంపేట, మార్చి 12, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీపరివార్ ఆధ్వర్యంలో పరమ పూజ్య డా.ఎం.శ్రీనివాసరావు గురూజీ జన్మదినోత్సవం సందర్భంగా టీచర్స్, వాలంటీర్స్, సాధకులు బ్లడ్ డొనేషన్ క్యాంపును వరంగల్ జిల్లా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పరివార్ ఆధ్వర్యంలో టీచర్స్, వాలంటీర్స్, సాధకులు నిర్వహించిన కార్యక్రమంలో 15 యూనిట్‌ల రక్తాన్ని దానం చేశారు. రక్తదానం చేసిన వారిని నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, డా.మోహన్‌దాస్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నర్సంపేట సూపరిండెంట్ డా.కిషన్‌లు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. పరివార్ టీచర్ నర్సంపేట ఇంచార్జ్ సదానందం, బాపూజీ పరివార్ ఆఫీస్ మేనేజర్ వంశీకృష్ణ, బాపూజీ ట్రేనీ టీచర్ నరేంద్రచారిబాపూజీ, వాలంటీర్స్ నరేష్, రోజా, బేతి విశ్వబిందు, భాస్కర్ యాకాంబ్రం, రణదీప్, మహేష్, వేణు, అశోక్, రాజు, రాంరాజ్‌లు పాల్గొన్నారు.

# అనాథ పిల్లల వివాహానికి దాతల ఔదర్యం

నర్సంపేట, మార్చి 12, ప్రభాతవార్త



పట్టణంలోని సంజీవని అనాథ పిల్లల ఆశ్రమంలో ఇరువురు అనాథ అమ్మాయిల పిల్లలను పెంచి పెద్ద చేసి వారికి సరైన జత చూసి సంస్థ యజమానులు వివాహ వేడుకకు తల్లిదండ్రులుగా మారి డా.మోహన్‌రావు వినోద దంపతులు ఆధ్వర్యంలో పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా ఉన్నతాధికారుల బృందం, నర్సంపేట స్థానిక ఐసిడిఎస్ అధికారులు నూతన వదూవరులను ఆశీర్వదించి వారి యొక్క వైవాహిక జీవితానికి ఆశీస్సులు అందజేశారు. ఈ వేడుకలో స్థానిక ఐసిడిఎస్, సిడిపివో మధురిమ, సూపర్వైజర్ రమాదేవి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సిహెచ్ శ్రీదేవి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కే.వసుధ, మహబూబాబాద్ చైర్మన్ నాగవాణి, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు డి. రాజు, బి. సరిత, ఆర్. సురేష్‌కుమార్, కౌనిలర్ నరసింహస్వామి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపరితల గనిని పరిశీలించిన నాయకులు

కోల్ బెల్ట్, మార్చి 12, (ప్రభాతవార్త)

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓసిపి 3 ఉపరితల గనిని, ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్ గారి ఆదేశానుసారం బుధవారం భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ కేటీకే ఓసీపీ 3 లో ఉన్నటువంటి యాజమాన్యం నీటి సౌకర్యం కల్పించడంలో పూర్తిగా విఫలమైనదని, ఎంతో శ్రమ కోర్చి క్వారీ నుండి బొగ్గు తీసి డంప్ యార్డ్ లో పోసినటువంటి బొగ్గు నిలువలు పూర్తిగా కాలిపోవడం జరుగుతున్నదని అన్నారు. క్వారీ



నుండి దంపు యార్డ్ కు దంపర్లు నడవడం వలన రోడ్లు పూర్తిగా దుమ్ముతో నిండిపోతున్నాయి. దీనివల్ల కార్మికులు అస్వస్థతకు గురయ్యే ప్రమాదం కూడా ఉన్నది. అలాగే అక్కడ పని చేస్తున్నటువంటి వారికి ఎలాంటి షెల్టర్లు షట్టర్లు కూడా లేకుండా ఉన్నాయి. తక్షణమే కార్మికులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) తరపున యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జనరల్ సెక్రెటరీ పసునూటి రాజేందర్, ఏరియా స్ట్రక్చర్ కమిటీ మెంబర్ షేక్ హుస్సేన్ పాల్గొనడం జరిగింది.

జయశంకర్ వార్త

## డిజిటల్ చెల్లింపులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**ఆర్.బి.ఐ అధికారి వెంకటరమణ**

**చెల్పూర్ పాఠశాలలో డిజిటల్ పేమెంట్స్ పై అవగాహన**

గణపురం మార్చి 12 (ప్రభాతవార్త)



డిజిటల్ చెల్లింపు లపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆర్.బి.ఐ అధికారి వెంకటరమణ అన్నారు.చెల్పూర్ పాఠశాలలో డిజిటల్ పేమెంట్స్ పై అవగాహన పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి వెంకటరమణ మాట్లాడుతూ డిజిటల్ పేమెంట్స్ అవగాహన పెంపొందించు కోవాలని ఫోన్ పే, గూగుల్ పే, భీమ్ అఫ్, పేటీమ్, మొదలైన సేవలను వివరించారు. తెలియని వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్ కు సమాచారం చెప్పోద్దని. అకౌంట్, ఎటిఎం ఓటీపీ సి వి వి నంబర్స్ ఎవరికీ చెప్పద్దని. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ "1930" సమాచారం అందించాలని సూచించారు.ఆన్ లైన్ గేమ్స్, లోన్స్ పట్ల జాగ్రత్త వహించాలని బ్యాంకులు పరిష్కారం చూపని సమస్యలుంటే ఆర్.బి.ఐ పరిష్కారం చూపిస్తుందన్నారు ఈ సదస్సులో ఆర్బిఐ అధికారులు భరత్ కుమార్, టీజీబీవరంగల్ రీజినల్ ఆఫీస్ నుండి నోడల్ అధికారి శ్రీనివాస్ ఎస్ ఎల్ సి కౌన్సిలర్. ప్రేమ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ మల్లేష్, బ్యాంకు మిత్ర పూర్ణచందర్, పాఠశాల ఇంచార్జి జ్యోతి సిబ్బంది పాల్గొన్నారు.

## బడ్జెట్ లో విద్యారంగానికి నిధులు కేటాయించాలి

గణపురం మార్చి 12 (ప్రభాతవార్త)



విద్యారంగానికి వచ్చే బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించాలని బిజెవై ఎమ్ కళాశాల ల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థు లు ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు.కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్లు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని,విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నా౦న్నారు.రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పూర్తి స్థాయిలో బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ చరిమల ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో గాయపడ్డ చిన్నారికి ఆర్థిక సహాయం

భూపాలపల్లి రూరల్, మార్చి 12, (ప్రభాతవార్త :

భూపాలపల్లి మున్సిపాలిటీ ఎల్బీనగర్ కు చెందిన చిన్నారి కాసిపేట అక్షిత కు గతంలో 50 శాతం అగ్ని ప్రమాదంలో కాలి రెండు కాళ్లు అతుక్కు పోవడం జరిగింది నిరుపేద పేద కుటుంబానికి చెందిన అక్షయ.కు ఒక కాలు ఒక శస్త్ర చికిత్స చేశారు మరియు రెండో కాలు శస్త్ర చికిత్స చేయుటకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న. అక్షయ కు ఈరోజు భూపాలపల్లి జయశంకర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 23 మంది దాతలు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించినట్లు జయశంకర్ భూపాలపల్లి వాకర్స్ అసోసియేషన్ ప్రచార కార్యదర్శి భీమనాధుని సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు ఈరోజు అసోసియేషన్ అధ్యక్షులు రోడ్డ రవీందర్ ఆధ్వర్యంలో అక్షయ తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. అసోసియేషన్ నాయకులు కొల తిరుపతి గౌడ్, బిల్ల రాజిరెడ్డి, మోరు శంకరమూర్తి, రాజు ,రవీందర్.. ఆర్థిక సాయం చేసిన దాతలు పాల్గొన్నారు.



## ఒగ్గు కళాకారుల కుటుంబాలను పరామర్శించిన నాయకులు

భూపాలపల్లి టౌన్ , మార్చి 12, (ప్రభాతవార్త)



గత కొన్ని రోజుల క్రితం గుండె ఆపరేషన్ చేసుకున్నా అంతర్జాతీయ, జాతీయ ఒగ్గు కళాకారుడు, ఒగ్గు బీర్ల సంఘం పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు బొప్పనపల్లి ఐలయ్య, ఒగ్గు బీర్ల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఒగ్గరి రాజు, ఒగ్గరి తిరుపతి తండ్రి సీనియర్ ఒగ్గు కళాకారుడు ఒగ్గరి ఐలయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను ఒగ్గు బీర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి, భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల రాజయ్య, భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ముస్కె శ్రీకాంత్, భూపాలపల్లి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అమృత అశోక్ తదితరులు పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా తోటి కార్మికులు

మల్హర్ రావు, మార్చి 12, (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం అగ్ని ప్రమాదం సంభవించి రెండు ఇండ్లు కాలిపోగా బాధితులలో ఒకరైన ఇందారం కుమార్ కుటుంబానికి తాను పనిచేస్తున్న ఏఎంఆర్ సంస్థ తోటి ఉద్యోగులు తమ వంతు సహాయంగా పదివేల రూపాయలు జమ చేసి బుధవారం కుమార్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ఆపద కాలంలో ఆదుకున్న తన తోటి స్నేహితులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిక్క లక్ష్మణ్, ఎం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మహిళ అధ్యక్షురాలు

మహాముత్తారం, మార్చి 12, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామ పంచాయితీ (పోచంపల్లి) గ్రామంలో బత్తుల రాజమ్మ వెంకటి దంపతుల ఏకైక పుత్రిక సాహితీ ఆంజనేయులు వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన కీ"శ్రే" కీర్తి బాయి సహోదరిమణి కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దరంసోతూ సుజా వేడుకల్లో పాల్గొనగా వారితో పాటు ముకులోత్ శ్రీనివాస్ నాయక్ ,మనేటి బానయ్య, దరంసోత్ శ్రీను, జర్పుల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జిఎం కు అధికార సంఘం వినతి పత్రం సమర్పణ

కోల్ బెల్ట్, మార్చి 12, (ప్రభాతవార్త)

భూపాలపల్లి ఏరియా జిఎం కార్యాలయంలో అధికారుల సంఘం ఆధ్వర్యంలో జిఎంకు మెమొరాండం ఇవ్వడం జరిగింది. సింగరేణి సంస్థలో విభాగ అధిపతులుగా బయటి వ్యక్తులను నియమించడం సరి అయినది కాదు అని అభిప్రాయపడుతూ సంస్థలో అన్ని కష్ట సమయాలలో ఉద్యోగులు అధికారులు సమిష్టి కృషితో లాభదాయకంగా మలుచుకొన్న ప్రస్తుత సమయం లో 30 సంవత్సరాల పైబడి అనుభవం ఉన్నవారిని మరియు సర్వీస్ చేసినవారిని కాదని కొత్త పద్ధతిలో బయటి వ్యక్తులను నియమించడం అంకితభావంతో పని చేసే అధికారులను నిరుత్సాహపరిచేదిగాను అభద్రతకు గురిచేసేదిగాను ఉంది. బయట వ్యక్తులకు మన సంస్థలోని ప్రక్రియలు మరియు పద్ధతులపైన అవగాహన చాలా తక్కువగా ఉంటుంది. వారు ఇతర విభాగాలతో సమన్వయం చేయడం కూడా కష్టంగా ఉంటుంది. మన సంస్థలో నిష్ణాతులు ఐన వైద్యులు చాలా మంది ఉన్నారు. వారు ఉండగా వేరే వారిని పరిపాలన లో నియమించడం సరి అయినది కాదని అన్నారు . పైన తెలిపిన కారణాల దృష్ట్యా ఇటీవల విడుదల చేసిన చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ మరియు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఉద్యోగ ప్రకటలను వెంటనే పునః పరిశీలించి ఉపసంహరించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యతులో కూడా ఇలాంటి ప్రకటనలు ఇవ్వకుండా చూడాలని తద్వారా అధికారుల మనోబలాన్ని పెంచి సంస్థ అభివృద్ధికి దోహదపడవల సిందిగా కోరారు. అధికారుల సంఘం అధ్యక్షులు గి. వెంకట రామ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జాకీర్ హుస్సేన్, జనరల్ సెక్రెటరీ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారని ఏరియా అధికార ప్రతినిధి కాపూరి మారుతి తెలియజేశారు.



మహబూబాబాద్ వార్త

# ఆరోగ్యకేంద్రాల్లో ఫార్మాసిస్ట్‌ల పాత్ర కీలకం

**-డియంహెచ్‌వో మురళిధర్**

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి12,ప్రభాతవార్త:*



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫార్మాసిస్ట్‌లు ముఖ్య పాత్ర పోషిస్తారని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళిధర్ అన్నారు. బుధవారం స్థానిక ఐఎంఏ హాల్లో ఫార్మాసిస్ట్‌లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ మందుల గడువుతేది పూర్తికాకుండా చూసుకోవాలని మందుల ఇండెంట్ మూడు నెలల ముందుగానే సెంట్రల్ డ్రగ్స్ స్టోర్స్‌కి లెటర్ పెట్టాలన్నారు. మందుల డోసుల వివరాలను ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. ఏనిమియా ఉన్న గర్భిణీ స్త్రీలకు ఐరన్ పోలిక్ ఆసిడ్ టాబ్లెట్‌లను పంపిణీ చేయాలన్నారు. 6నెలల నుండి 59నెలల వరకు ఐఎఫ్ఏ సిరప్, ఐదు సంవత్సరాల నుండి 9సంవత్సరాల పిల్లలకు ఐఎఫ్ఏ పింక్ కలర్ టాబ్లెట్‌లను అదేవిధంగా 10సంవత్సరాల నుండి 19సంవత్సరాల పిల్లలకు ఐఎఫ్ఏ నీలం రంగు టాబ్లెట్స్‌ను ఏడాది పొడవునా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, శిక్షకులు ఇంచార్జ్ డిపిహెచ్ఎన్‌వో మంగమ్మ, ఫార్మసిస్ట్ రామారావు, సబ్‌యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిఈవో అరుణ, జిల్లాలోని ఫార్మాసిస్ట్‌లు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ఉద్యమకారుల గురించి మాట్లాడాలి

**-ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన రామరాజు**

*మహబూబాబాద్ టౌన్,మార్చి12,ప్రభాతవార్త:*



రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనందున ఉద్యమకారులకు ఇచ్చిన హామిల గురించి మాట్లాడాలని తెలంగాణ మలిదశ ఉద్యమనేత శంతన్ రామరాజు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను కోరారు. ఈ సందర్భంగా బుధవారం సంబందిత వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మేధావుల బలిదానాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను గుర్తించింది కాంగ్రెస్‌పార్టీనే అని మరువొద్దన్నారు. ఉద్యమకారులు ఆందోళన చెందవద్దని ఆరు గ్యారెంటీల్లో చాలా వరకు అమలు చేసిన ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామిలను కూడా నిలుపుకుంటుందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్సీ సీట్లలో సైతం ఉద్యమకారులకే పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఏదిఏమైనా తెలంగాణ ఇచ్చిన పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామిలను కూడా తప్పకుండా నెరవేరుస్తుందని ఆకాంక్షించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

*మరిపెడ,మార్చి12,ప్రభాతవార్త:*



పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని మహబూబాబాద్ జిల్లా మహిళా శిశుసంక్షేమశాఖ, మహిళా సాధికారత కేంద్రం అధికారిని కవిత, కోఆర్డినేటర్ మహేశ్వరిలు అన్నారు. బుధవారం మరిపెడ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ ఆధ్వర్యంలో బేటి బచావో-బేటి పడావో కార్యక్రమంపై బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు విద్యను అభ్యసించడం ద్వారా వారి కుటుంబాన్ని, సమాజాన్ని అభివృద్ధిలోకి తీసుకెళ్లే అవకాశాలు ఉంటాయన్నారు. మహిళలు సాంఘికంగా, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ముక్తిభారత్, బాల్యవివాహాలు, లింగసమానత్వం, మానవ అక్రమ రవాణా, సైబర్‌క్రైమ్, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్లు 181, 100,1098,1930,14567నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కిసాన్‌మోర్చ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

*బయ్యారం,మార్చి12,ప్రభాతవార్త:*



కిసాన్‌మోర్చ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో ఈ నెల 13న జరిగే ధర్నాను విజయవంతం చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ సర్కార్ రైతులకు లిఖితపూర్వకంగా ఇచ్చిన హామిలను అమలు చేయకుండా రైతు వ్యతిరేక కార్పోరేట్‌లకు అనుకూలంగా తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను ఉపసంహరించుకున్నట్లు ప్రకటించి మరోసారి దొడ్డిదారిన నూతన జాతీయ మార్కెటింగ్ వ్యవసాయ విధానం పేరుతో రైతంగాన్ని వ్యవసాయానికి దూరం చేసే విదానాలను తీవ్రతరం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విధానాల వల్ల రైతులు, కార్మికులు అనేక నష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు. రైతుల పంటలకు మద్ధతుధర కల్పిస్తూ వ్యవసాయ ఖర్చులకు అదనంగా 50శాతం జోడించి చట్టం చేసి రైతులను రుణవిముక్తులను చేయాలని డిమాండ్ చేశారు. రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు హైద్రాబాద్‌లోని ఇందిరా పార్కులో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కార్గో సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**-ఖమ్మం-వరంగల్ ఆర్టీసీ ఆర్.ఎం రామారావు**

*మరిపెడ,మార్చి12,ప్రభాతవార్త:*



ప్రజలు కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని టిజిఆర్‌టిసి ఖమ్మం, వరంగల్ ఆర్.ఎం రామారావు కోరారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటికేంద్రంలోని బస్టాండ్ కాంప్లెక్స్‌లోని వేదశ్రీ ఫుట్‌వేర్ టిజిఆర్‌టిసి కార్గోసెంటర్‌ను ప్రారంభించారు. మరిపెడ పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్గో సెంటర్ నెంబర్ 8179484778, 8074226876నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, రామయ్య, నరేందర్, వేలాద్రి, గణేష్, లావణ్య, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి12,ప్రభాతవార్త:*




మహబూబాబాద్ వాసవికపుల్స్‌క్లబ్ అధ్యక్షుడు నాళ్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ఇంటర్నేషనల్ వైస్‌ప్రసిడెంట్ మాలె యోగేశ్వర్‌లు మాట్లాడుతూ అన్నిరంగాల్లో ముందుండే స్త్రీ యొక్క ఔన్నత్యాన్ని చాటిస్తూ వారి గొప్పతనాన్ని కీర్తించారు. అనంతరం క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన వాసవికపుల్స్ క్లబ్ అధ్యక్షునిగా నాళ్ల వేణుగోపాల్, సెక్రటరీగా జంగాల విజయ్, ట్రెజరర్‌గా వనమాల సురేష్‌లు ఎన్నిక కాగా వైస్‌గవర్నర్ ఉమాఉపేందర్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ఎక్సైజ్‌శాఖ నుండి మౌనిక, రూరల్ ఎస్సై దీపిక, ఐకాన్ అవార్డు గ్రహీత సుమతి, ఇమ్మడి కృష్ణమూర్తి, రమేష్, బొల్లం శ్రీనివాస్, శ్రీనివాస్, జంగాల సదాశివుడు, మాలె నవీన్, అంబరీష, శ్రీధర్, నర్సింహారావు, లక్ష్మినారాయణ, నవీన్, అంబరీష, శ్రీనివాస్, విజయ్‌కుమార్, నలీన్, స్రవన్‌కుమార్, రవి, లక్ష్మణ్, మంగపతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి12,ప్రభాతవార్త:*



రైతులకు వ్యవసాయ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. బుధవారం మండలంలోని సంద్రలగూడెం రైతు వేధికను ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యాసంగిలో వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి, వ్యవసాయ అధికారి(సాంకేతిక) రాజు, కంబాలపల్లి క్లస్టర్ ఇంచార్జ్ ఏఈవో రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసినా ముసుగు తీయరా..?

*బయ్యారం,మార్చి12,ప్రభాతవార్త:*



రాష్ట్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో గత ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. మార్చి 3న ఫలితాలు వెలువడ్డాయి. మండలంలోని గంధంపల్లి పంచాయతీ పరిధిలో ఎన్నికలకోడ్ నేపథ్యంలో అధికార సిబ్బంది పార్టీ దిమ్మెలు, నాయకుల విగ్రహాలకు ముసుగులు వేశారు. ఎన్నికల కోడ్ మార్చి 4న ముగిసినా నేటికి వాటి ముసుగులు తొలగించలేదు. దీంతో స్థానికులు ఎన్నికల కోడ్ ముగిసినా విగ్రహాల ముసుగులు తీయరా అని చర్చించుకుంటున్నారు.

## మానవ మనుగడ కోసం మొక్కలను నాటాలి

*దుగ్గొండి, మార్చి 12, ప్రభాతవార్త*



మానవ మనుగడ కోసం మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎంపిడివో డా.లెక్కల అరుందతి అన్నారు. మండలంలోని గిర్నిబావి వన నర్సరీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన నర్సరీలో మొక్కలను బాగా చూసుకోవాలన్నారు. ప్రతి రోజు మొక్కలకు నీరు పెట్టాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే మొక్కలను బాగా నాటే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం ఎన్ని రకాల మొక్కలు పెంచుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నూనె వేణు ప్రసాద్, కారోబార్ ముసుగు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత మోడి సమర్ధవంతమైన పాలన

**-గోగుల రాణా ప్రతాప్**

**-బిజెపిలో భారీగా చేరికలు**

నల్లబెల్లి, మార్చి 12, ప్రభాతవార్త

సుస్థిర ప్రభుత్వం అవినీతి రహిత సమర్ధవంతమైన పాలన భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్రమోడీ వల్లనే సాధ్యమవుతుందని గమనించిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బిజెపి వైపు చూస్తున్నారని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ముచ్చింపు గ్రామానికి చెందిన కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బుదవారం బిజెపి మండల ఉపాధ్యక్షుడు తడక వినయ్‌గౌడ్ అధ్యక్షతన ముచ్చింపుల గ్రామ బూత్ అధ్యక్షుడు ఊటుకూరి చిరంజీవిగౌడ్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు దొమ్మటి శ్రీనుగౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తిని మల్లికార్జున్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కక్కెర్ల సమ్మయ్యగౌడ్, బత్తిని కుమారస్వామిగౌడ్, దొమ్మటి బచ్చాలు, వీరగోని వీరయ్యతో పాటు



10 కుటుంబాలు బిజెపిలో చేరారు. వీరికి రాణా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాణాప్రతాప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా 66 మోసాలతో మోసపూరిత ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరో మారుమభ్యపెట్టే ప్రయత్నం చేస్తూ కాలం వెళ్లబుచ్చడంతో పాటు రెండు నెలల క్రితం అన్ని గ్రామపంచాయతీలలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు గ్రామ సభలను ఏర్పాటు చేసి ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి నేడు మండలానికి ఒక గ్రామం ఎంపిక చేసి ఆ గ్రామంలో మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల కోసం ముగ్గులు పోసి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని ఆయన జోస్యం చెప్పారు. రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కపటనాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చేపే విధంగా భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. దేశానికి భారతీయ జనతా పార్టీతోనే పురోగతి అని గమనించిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడం తన బాధ్యతని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వల్లె పర్వతాలు, పెరుమాండ్ల కోటి, స్థానిక నాయకులు ధర్మారం క్రాంతికుమార్, బొట్ల ప్రతాప్, పులి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రణీతకు పాలిటెక్నిక్ లెక్చరర్స్‌లో రాష్ట్ర మొదటిర్యాంక్

చిన్నగూడూరు,మార్చి12,ప్రభాతవార్త



చిన్నగూడూరు మండలకేంద్రానికి చెందిన డాక్టర్ పల్లేర్ల ప్రణీత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కొలువైన పాలిటెక్నిక్ లెక్చరర్స్ ఫార్మసీలో తెలంగాణలో మొదటిర్యాంక్ సాదించిన పల్లేర్ల ప్రణీతకు రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో వరంగల్ ప్రభుత్వ ఉమెన్స్ కళాశాలలో ఫార్మసీ లెక్చరర్‌గా ఉద్యోగ నియామక పత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌ల చేతుల మీదుగా అందజేశారు. ప్రణీత చిన్న గూడూరు వాసి కావడంతో మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శా

తొర్రూరు,మార్చి 12,ప్రభాతవార్త



మండంలోని సోమారం గ్రామానికి చెందిన గీతా కార్మికుడు రావుల దామోదర్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెటుపై నుండి పడి కాలు విరగడంతో బుధవారం గోపా సంఘం నాయకులు సందర్శించి పరామర్శించారు.ఈ సందర్భంగా గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తాటి చెట్టు నుంచి పడిన గీతా కార్మికులను ప్రభుత్వం వెంటే ఎక్స్‌గ్రేసియా ఇచ్చి ఆదుకోవాలని,అంగవైకల్యం చెంది ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని,తాటి కల్లు అమ్ముకొని జీవించే గీత కార్మికులకు ఆర్థిక సహాయం,కాటమయ్య రక్షణ కవచాలు కూడా వెంటనే గీత కార్మికులకు ఇవ్వాలని అన్నారు.కల్లు గీత కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలని కోరారు.ఈ కారక్రమంలో కంతమహేశ్వర గౌడ సంఘం తొర్రూరు అధ్యక్షులు నిమ్మల శేఖర్ గౌడ్,గౌడ సహకార పరపతి సంఘం కార్యవర్గ సభ్యులు రావుల సందానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

నెల్లికుదురు,మార్చి 12, ప్రభాతవార్త

మండలంలోని శ్రీరామగిరి ప్రాథమికొన్నత పాఠశాలలో బుధవారం స్వయం పాలన దినోత్సవంను నిర్వహించుకున్నట్లు పాఠశాల ఎచ్ఎం బొమ్మరాతి సాయిలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవంలో పాఠశాల విద్యార్థులు ఉపాద్యాయులుగా తమతోటి విద్యార్థిని,విద్యార్థులకు పాఠాలను భోదించడంతోపాటు పలువురు విద్యార్థులు డిఈఓగా,ఎంఈఓగా,ఎచ్ఎంగా విధులను నిర్వర్తించి ఆకట్టుకున్నారన్నారు.కాగ విద్యార్థులు డిఈఓగా అక్షిత్‌కుమార్,ఎంఈఓగా వర్షిత్,ఎచ్ఎంగా వెంకటసాయిలు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు విలియమ్స్,భాగ్యమ్మ,పి యాదగిరి, కవిత, శ్రీనివాస్‌రెడ్డి,నర్సింహారెడ్డి,సుధాకర్,మాదురి తదితరులు పాల్గొన్నారు.



## సహాయం చేయడం అభినందనీయం

**తాసిల్దార్ నాగరాజు**

నరసింహుల పేట,ప్రభాతవార్త



సమాజంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబాలకు సహాయం చేయడం అభినందనీయమని తాసిల్దార్ నాగరాజు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పకీర తండా వాసులకు యునైటెడ్ వే ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థ వారి ఆధ్వర్యంలో జీవనోపాధి సాయం పాత ఇండ్ల పునర్నిర్మాణం సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు వాటర్ ప్లాంట్ వంట సామాన్లు అందించిన పట్ల వారిని అభినందించారు. ఎంపీడీవో కిన్నెర యాకయ్య ఎస్సై సురేష్ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సీనియర్ మేనేజర్ మెరుగు భరత్ కుమార్ మేనేజర్ కే రాములు ఏరికొండ సతీష్ సూర్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బంకు యజమానికి భూమి రిజిస్ట్రేషన్

ప్రభాతవార్త నర్సింహులపేట



నర్సింహులపేట మండలం గోపతండ ఇండియన్ ఆయిల్ కంపెనీకి కంపెనీకి చెందిన శ్రీ వేంకటేశ్వర బంకు గత ఐదు సంవత్సరాల క్రితం అజ్మీర జగన్ నుండి లీజుకు తీసుకోవడం జరిగిందని ధరణి ఫోర్జరీ తప్పిదాల వల్ల లీజికి ఇచ్చిన భూమి యజమాని నుండి భూమి తమ పేరు మీద పాస్బుక్ రిలీజ్ కావడంతో తాను బంకు లీజుకు ఇచ్చిన వారికి నేడు రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం జరిగిందని నేను ఎలాంటి తప్పు చేయకుండా తమపై లేనిపోని ఆరోపణలు చేసి తన కంపెనీకి చెడ్డ పేరు తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.

## మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

నరసింహుల పేట,ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రగతి సేవా సమితి వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల్లో ప్రజల ఆరోగ్య సంక్షేమం దృష్టిలో పెట్టుకొని వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులు అభినందించారు ఈ సందర్భంగా ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దెల జాను మాట్లాడుతూ ప్రస్తుత ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత విద్యా వైద్యం వృత్తి నైపుణ్యం శిక్షణ ఇవ్వడం జరుగుతుందని నేడు నిర్వహించిన వైద్య పరీక్షలో 92 మందికి పరీక్షలు చేయగా 42 మందిని శంకర్ కంటి ఆసుపత్రి హైదరాబాద్కు ఆపరేషన్ కోసం పంపీయడం జరుగుతుందని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాకయ్య ఎస్సై సురేష్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మెరుగు సత్యనారాయణ గౌడ్ ప్రోగ్రాం ఆఫీసర్ రామ్మూర్తి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎంపిపి పరామర్శ

చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలోని బాపునగర్ గ్రామంలో బాదిత కుటుంబాన్ని మాజి ఎంపిపి కేతిడి వీరారెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బాదావత్ మేగ్యానాయక్ తల్లి లచ్చమ్మ బుదవారం అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎంపిపి గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల యూత్ అధ్యక్షులు బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజేందర్, రాంచంద్రునాయక్, బాలు, భాస్కర్, భద్రు, దేవేందర్, సూర్య, తదితరులు పాల్గొన్నారు.



## తేనెటీగల పెంపకంపై అవగాహన సదస్సు

*గూడూరు, మార్చి 12, ప్రభాతవార్త*

శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై గూడూరు రైతు వేదికలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అటవీశాఖ, వ్యవసాయశాఖలకు చెందిన పలువురు శాస్త్రవేత్తలు, అధికారులు ఈ సదస్సులో నేటి



సమాజంలో తేనె వాడకానికి పెరిగిన ఆవశ్యకత, తేనిటీగల పెంపకం వల్ల ఒనగూరే లాభాల గురించి వివరించారు. తేనెకు ఉన్న డిమాండ్ నేపథ్యంలో వినియోగదారులకు మూర్కెట్‌లలో నకిలీ తేనె అంటగడుతున్నారన్నారు. దీనిని ధృష్టిలో ఉంచుకొని రైతులు తేనెటీగల పెంపకాన్ని ఎంచుకోవాలని, ప్రభుత్వం కూడా తేనె ఉత్పత్తిని ప్రోత్సహిస్తుందని సూచించారు. ఉద్యానవన పంటలైన నువ్వులు, ఆవాలు, కుసుమ, కంది, వరిపొలాల్లో తేనెటీగల పెట్టెలను అమర్చి లాభాలు పొందవచ్చని, యేడాది పొడువునా ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా వీటిని పెంచవచ్చని సూచించారు. తేనెటీగల పెంపకం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. ఈ సదస్సులో శాస్త్రవేత్తలు పి రజనీకాంత్, సునీత, డిఎఓ విజయనిర్మల, ఎడిఎ శ్రీనివాసరావు, ఎఫ్‌డిఓ చంద్రశేఖర్, ఎఓ అబ్దుల్‌మాలిక్ పాల్గొన్నారు.

## ఆదివాసీలను విడుదల చేయాలి

*గూడూరు, మార్చి 12, ప్రభాతవార్త*

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని రింగారిట్ గ్రామంలో పోలీసులు అరెస్టు చేసిన ఆదివాసీలను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ డిమాండ్ చేసారు. గూడూరులో బుధవారం జరిగిన తుడుందెబ్బ



సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజనిర్ధారణ చేయకుండా అమాయక ఆదివాసీలను అరెస్టు చేయడం సరైంది కాదని దీనిని తుడుందెబ్బ ఖండిస్తున్నదన్నారు. టైగర్‌జోన్, ఓపెన్‌కాస్టుల పేరిట ఆదివాసీ గ్రామాలను తరలించే కుట్రలను ఇకనైనా ఆపివేయాలన్నారు. అడవులను నమ్ముకొని బ్రతికే ఆదివాసీలు అడవులను ధ్వంసం చేసే చర్యలకు పూనుకోరన్నారు. అడవిలో చెట్లు నరికారన్న నెపంతో దీనిపై మాట్లాడి పంపిస్తామని ఆదివాసీలను కార్యాలయానికి తీసుకువెళ్లిన అటవీశాఖ అధికారులు అన్యాయంగా అరెస్టు చేసారని ఆరోపించారు. తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు ఈనెల 11న అటవీప్రాంతానికి వెళ్లి పరిశీలించడం జరిగిందని, అటవీ అధికారులు ఆరోపిస్తున్నట్లు అక్కడేమీ జరగలేదని అన్నారు. అరెస్టు చేసిన ఆదివాసీలను వెంటనే విడదల చేయని పక్షంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో డిఎఫ్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు, జిల్లా జెఏసి చైర్మన్ కొట్టెం ముఖర్జి, మంగయ్య, మల్లేష్, నాగేష్, సునీల్, రాజు, సురేష్, సురేందర్, ఎర్రయ్య పాల్గొన్నారు.

## రైతువేదికను సందర్శించిన డిఎఓ

*గూడూరు, మార్చి 12, ప్రభాతవార్త*

మండలంలోని బొద్దుగొండ రైతువేదిక భవనాన్ని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు వేదికలో నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేసారు. రైతువేదిక ద్వారా రైతులకు అందిస్తున్న కార్యక్రమాలు, నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతువేదిక నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేసారు. డిఎఓ వెంట ఎడిఎ శ్రీనివాసరావు, ఎఓ అబ్దుల్‌మాలిక్ ఉన్నారు.

## అంగ రంగ వైభవంగా లాల్ బహదూర్ విద్యా కళాశాల వార్షికోత్సవం

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మార్చ్ 12:*

లాల్ బహదూర్ విద్యా కళాశాల లో ఈరోజు వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొని కాబోయే ఉపాధ్యాయులకు




శుభాకాంక్షలు తెలిపి, భవిషత్తు లో మంచి ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకోవాలని.. కాలేజీ పేరు నిలబెట్టాలని టీచర్ ఉద్యోగం కోసమే కాకుండా గ్రూప్ పరీక్షలపై కూడా దృష్టిపెట్టాలని.. ఇదే కాలేజీ లో మొదటి లెక్చరర్ గా నియామకం అయ్యానని ఇప్పుడిదే కాలేజీ లో గెస్ట్ గా వచ్చానని.. ఎల్ బి కాలేజీ అనేది ఒక బ్రాండ్ అని సంతోషాన్ని వెలిబుచ్చారు. లెక్చరర్లకు, విద్యార్థులకు తగు సూచనలు ఇచ్చి తన గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి జ్ఞాపికలను అందజేశారు. ఆద్యంతం సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్దులు అలరించారు. విశిష్ట అతిథిగా కాకతీయ యూనివర్సిటీ విద్యావిభాగం డీన్ ప్రొఫెసర్ రామ్ నాథ్ కిషన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ శ్యాం సుందర్, సెక్రటరీ ప్రేమ్ కుమార్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ జస్పాల్ సింగ్, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ ౖ ప్రసాద్, లెక్చరర్స్ మరియు ఛాత్రోపాద్యాయులు పాల్గొన్నారు.

## మాదిగలకు అన్యాయం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.

### రెండో రోజు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష.

*శాయంపేట ,మార్చి 12 ,(ప్రభాతవార్త )*

ఎస్సీ వర్గీకరణ లో మాదిగలకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఎమ్మార్పీఎస్ మండల స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముఖేష్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి రెండవ రోజుకు చేరింది. ఈ నిరాహార దీక్ష శిబిరాన్ని దళిత నాయకుడు రేణికుంట్ల సదయ్య ప్రారంభించారు. ఈ మేరకు ముఖేష్ మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ ద్వారా మాదిగలకు రావాల్సిన వాటా కంటే 2 శాతం తక్కువ రిజర్వేషన్లు వచ్చాయన్నారు. 15 లక్షల జనాభా ఉన్న మాలలకు 5 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని, 32 లక్షల మంది ఉన్న మాదిగలకు ఏ ప్రాతిపదికన తీసుకున్నా 11 శాతం రావాలన్నారు. డాక్టర్ షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికలో లోపాలను సవరించి ఎస్సీ వర్గీకరణ సీఎం రేవంత్‌రెడ్డి సర్దుబాటు చేసుకోవాలనడం సరికాదని, నిర్ణయాన్ని పున్ణపరిశీలించి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. ఈదీక్ష శిబిరంలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మారెపల్లి మోహన్ మాదిగ, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గాదె రాజేందర్, కొమ్ముల విజయ్ కుమార్ (నాని), పెంబర్తి సాంబయ్య మాదిగ, పోతుగంటి సాంబరాజు మాదిగ, కొమ్ముల సంతోష్ మాదిగ, రేణుకుంట్ల రాజశేఖర్ మాదిగ పాల్గొన్నారు.








## బేరువాడ పాఠశాలలో స్వయంపాలన

*కేసముద్రం, మార్చి 12, ప్రభాతవార్త*

మండలంలోని బేరువాడ యుపిఎస్‌లో బుధవారం స్వయంపరిపాలన



దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆ ఒక్కరోజు ఉపాధ్యాయులు అవతారమెత్తిన విద్యార్థులు తరగతిగదుల్లో పాఠ్యాంశాలు బోధించి తోటి విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో హెచ్‌ఎం బీరం జనార్ధన్‌రెడ్డి స్వయంపాలనో భాగస్వాములైన విద్యార్థులను అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు వాగ్య, ఫైజుద్దీన్, శ్రీనివాస్, శ్రీలత, సంధ్య పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వెంకట నారాయణ ఆత్మీయ సన్మాన సభ

*మార్చి 12, ప్రభాతవార్త బాలసముద్రం :*

పశువైద్య !! పశుసంవర్ధక శాఖ అధికారి గా పనిచేసి హానుమకొండ జిల్లా నుండి జాయింట్ డైరెక్టర్ గా పదోన్నతి పై బదిలీ అయిన డాక్టర్ వెంకటనారాయణకు హన్మకొండ లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఘనంగా ఆత్మీయ సన్మాన సభ జరిగింది. ఈ సభకు హానుమకొండ జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి ఇన్చార్జ్‌డా. విజయభాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని అన్ని క్యాడర్ ల పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు పాల్గొని డాక్టర్ కె. వి. నారాయణ గత ఐదు సంవత్సరాలుగా హనుమకొండ జిల్లాలో అందరి మన్నలను పొంది ఉత్తమ అధికారిగా రెండు మార్లు కలెక్టర్లచే అవార్డు స్వీకరించిన ఉత్తమ అధికారి అని, వారు మంచి అడ్మినిస్ట్రేటర్ అని, జిల్లాలో అందరిని కలుపుకుపోయి సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారని, జిల్లాలో మంచి పరిపాలన దక్షుడిగా అందరిని సమన్వయంతో పనిచేస్తూ పశుసంవర్ధక శాఖను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టడంలో కృషి చేశారని వక్తలు తెలిపారు. డాక్టర్ వెంకట్ నారాయణ కు ఉద్యోగులందరూ కలిసిఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన డాక్టర్ వెంకట నారాయణ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో సిబ్బంది అందరూ చాలా కష్టపడతారని, అందరి సహకారంతో జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని, ఇక్కడి నుంచి పోవడం బాధగా ఉందని, పదోన్నతి కాబట్టి తప్పక వెళ్లాల్సి వచ్చిందని తన విధి నిర్వహణలో సహకరించిన సిబ్బంది అందరికీ ధన్య వాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు , హనుమకొండ జిల్లా టీజీవో అధ్యక్షులు డి. మురళీధర్ రెడ్డి , కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, టి ఎన్ జి ఓ అధ్యక్షులు ఆకుల రాజేందర్, కార్యదర్శి సోమన్న, జిల్లా ట్రెజరీ అధికారి ఆకవరం శ్రీనివాస్, డి ఆర్ డి ఓ మేన శ్రీనివాస్, ఎక్సైజ్ సూపరిండెంట్ చంద్రశేఖర్, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, డి సి ఓ సంజీవరెడ్డి, ఎల్. డి. ఎం. శ్రీనివాస్, రిటైర్డ్ ఆఫీసర్ హరి ప్రసాద్, పరకాల ఎండిఓ పెద్ది ఆంజనేయులు, పశుసంవర్ధక శాఖ వరంగల్ జె. డి డా. బాలకృష్ణ, సహాయ సంచాలకులు డాక్టర్ బాలకిషన్, డాక్టర్ రఘు బాబు, డాక్టర్ బాలాజీ, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రవికుమార్, వెటర్నరి అసిస్టెంట్ సర్జన్లు డాక్టర్ వినయ్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రణదీర్ రెడ్డి, డాక్టర్ మాలతి, డాక్టర్ దీపిక, డాక్టర్ ఊర్మిళ, డాక్టర్ అర్చన క్రాంతి, పదవీ విర మణ పొందిన డాక్టర్ విక్రమ్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ గోపాలరావు, డాక్టర్ సారంగపాణి, డాక్టర్ వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక శాఖ టీఎన్జీవో రాష్ట్ర అధ్య క్షులు బింగి సురేష్, లక్ష్మణ్, అజీమ్ పాషా, రమేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# పక్కాగా సీఎం పర్యటన ఏర్పాట్లు

## సభా స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్తా ప్రతినిధి, జనగామ:

ఈ నెల 16న ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో... బుధవారం ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి శివారులో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఆర్డీఓలు వెంకన్న, గోపీరామ్, సంబంధిత అధికారులతో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి పర్యవేక్షి ంచారు. ముందుగా హెలీప్యాడ్, సభా స్థలికి సంబంధించిన మ్యాప్ ను



పరిశీలించి, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులకు ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దిశానిర్దేశం చేశారు. అనంతరం హెలిప్యాడ్, సభను ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించి, పలు సూచనలు జారీ చేశారు. డయాస్, పోడియమ్స్, రైలింగ్ లను, పార్కింగ్ స్థలం వద్ద, సభా ప్రాంగణానికి కొంచెం దూరంలో తాగునీటి సౌకర్యం, అలాగే నీడ కోసం షామియానాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలు సరిపడా, ముందస్తు జాగ్రత్తలో భాగంగా అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు

# ఇంటర్ పరీక్ష కేంద్రం తనిఖీ

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ టౌన్, మార్చ్ 12 ప్రభాతవార్త:

బుధవారం, జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ పాఠశాల/కళాశాలలో జరుగుతోన్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగాపరీక్షా కేంద్రంలోని అన్ని గదులను సందర్శించి, పరీక్ష జరుగుతోన్న విధానాన్ని పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.. గైర్హాజరయ్యారు.. అనే వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపీరామ్, డీఐఈఓ జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ రీజియన్ లో పలువురు ఆర్టీసీ అధికారుల బదిలీలు

మార్చి 12, ప్రభాతవార్త బాలసముద్రం :

ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ ఆదేశాలతో బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలువురు అధికారులకు ప్రమోషన్లు, మరియు ట్రాన్స్ఫర్లు జరిగాయి. అందులో భాగంగా వరంగల్ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) గా పనిచేస్తున్న జి. మాధవరావు ను హైదరాబాద్ ఉప్పల్ వర్క్ షాప్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ (సి ఓ ఎస్) గా బదిలీ అయ్యారు. ఉప్పల్ వర్క్ షాప్ లో కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ ( సి ఓ ఎస్ ) గా పనిచేస్తున్న పి. రమేష్ వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) గా బదిలీ అయ్యారు. వరంగల్ వన్ డిపోలో డిపో మేనేజర్ గా పనిచేస్తున్న వంగల మోహన్ రావు ను హైదరాబాద్ లోనిమియాపూర్ వన్ డిపో డిఎంగా బదిలీ అయ్యారు. గతంలో భూపాలపల్లి డిపోలో డిపో మేనేజర్ గా పనిచేసి లీవ్ లో ఉన్న జి. లక్ష్మీ ్మనారాయణ ను సూర్యాపేట డిపో మేనేజర్ గా బదిలీ చేశారు. అలాగే ఇప్పటివరకు వరంగల్ పిఓ గా మరియు వరంగల్ జోనల్ స్టాప్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న పి. అర్పిత వరంగల్ వన్ డిపో మేనేజర్ గా బదిలీ అయ్యారు. అలాగే హయత్ నగర్ టు డిపో మేనేజర్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) గా చేస్తున్న పి. సైదులును వరంగల్ పర్సనల్ ఆఫీసర్ ( పి ఓ ) గా మరియు వరంగల్ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ గా నియమించారు.

# కోడూరు గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు దాసరి హరీష్



ప్రభాతవార్త,రఘునాథపల్లి:

రఘునాథపల్లి మండలం కోడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా దాసరి హరీష్ నియామకం అయ్యారు. అలాగే యూత్ ఉపాధ్యక్షుడు బండ సురేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ బండ నాగరాజు, బాష్పాక మణికుమార్ , తాళ్లపల్లి దుర్గ ప్రసాద్ తదితరులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఈనెల 16న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నందున యూత్ నాయకులు పెద్దఎత్తున హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

# కాలినడకన భద్రాద్రి సీతారామయ్యకు గోటితలంబ్రాల బియ్యం

గార్ల, మార్చి12 ప్రభాతవార్త:

భద్రాద్రిలో వెలసిన శ్రీకోదండ సీతారామచంద్రయ్య కళ్యాణ తలంబ్రాల కోసం గోటితలంబ్రాలను సమర్పించేందుకు శ్రీరాముడి భక్తులు బుధవారం గార్లమండలం మర్రిగూడెం గ్రామం నుండి కాలినడక భద్రాద్రికి బయలుదేరారు. రామభక్తులు తెలిపిన వివరాల ప్రకారం ఏప్రిల్ నెలలో శ్రీరామనవమి నాడు జరిగే సీతారాముడి కళ్యాణానికి గాను గోటిత లంబ్రాల సమర్పణ కోసం మండల కేంద్రానికి చెందిన వెంగళి బుచ్చిబాబు, మర్రిగూడెం గ్రామానికి చెందిన గణేష్ నాయక్, బాక్సింగ్ నాయక్, మహబూబాబాద్ పట్టణానికి చెందిన రాణాశంకర్,లు కలిసి మర్రిగూడెం గ్రామంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌కు వినతిపత్రం ఇచ్చిన మొక్కజొన్న రైతులు

## ఆర్గనైజర్ల పైన కేసులు నమోదు చేయాలి
## నష్టపరిహారం సత్వరమే చెల్లించాలని కలెక్టర్ ని కోరిన..
## ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి

వాజేడు ప్రభాతవార్త

వ్యవసాయానికి అనువుగా ఉన్న మారుమూల ఏజెన్సీ ప్రాంతాన్ని ప్రయోగశాల గా మార్చుకొని రైతుల చేత బాండ్ మొక్క జొన్న సాగు చేపిస్తున్నారని కొర్స నర్సింహా మూర్తి పేర్కొన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ బుధవారం వాజేడు మండల కేంద్రంలో ని రైతు వేదిక లో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాజేడు, వెంకటాపురం మండలాల మొక్కజొన్న రైతులు ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సింజెంట, బేయర్, హై టెక్, సీపీ వంటి బాండ్ మొక్కజొన్న పంటలు వేసి



తీవ్రంగా నష్టపయామని కలెక్టర్ దివాకర టి ఎస్ కు తెలిపారు. అధిక దిగుబడులు వస్తాయి, దిగుబడి రాకపోతే పంట నష్టం కూడా కంపెనీ నుండి ఇస్తామని ఆర్గనైజర్లు గుడవర్తి నర్సింహా మూర్తి, మన్యం సురేష్, నాగరాజు రైతులకు హామీ ఇచ్చారని అన్నారు. ఇప్పుడు ఆర్గనైజర్లు మాట మార్చుతున్నట్టు కలెక్టర్ ముందు రైతులు తమ ఆవేదన వెళ్ళబుచ్చారు. ఎకరానికి లక్షా ఇరవై వేల రూపాయలు పెట్టుబడి అయిందన్నారు. దిగుబడి మాత్రం ఒక టన్ను, ఒకటిన్నర టన్నులు వచ్చినాయని అన్నారు. ఎకరానికి లక్షా యాభై వేల రూపాయలు నష్టపరిహారం నేరుగా రైతుల ఖాతాలోకి వచ్చేలా చూడాలని నర్సింహా మూర్తి కలెక్టర్ ని కోరినారు. ఆర్గనైజర్ల బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి ఏసిబి విచారణకు ఆదేశిస్తే కోట్ల రూపాయల రైతుల సొమ్ము బయట పడుతుందని తెలిపారు. కంపెనీ మేనేజర్ల తో రైతులను సమావేశ పర్చాలని కు తెలపడం జరిగింది. రైతులను మోసం చేసిన ఆర్గనైజర్ల పైన పీడీ యాక్ట్ తో పాటు, ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు బనాయించాలని కలెక్టర్ ని ఆయన డిమాండ్ చేశారు. ఆర్గనైజర్ల పైన ఇప్పటివరకు కేసులు పెట్టక పోవడం కారణంగా నే విచారణ సజావుగా సాగడం లేదన్నారు. ఆర్గనైజర్ల ఎరువుల దుకాణాల తనిఖీ చేయాలని అధిక ధరలకు పురుగు మందులు విక్రయిస్తున్నారని రైతులు కలెక్టర్ కు వివరించారు. ఆర్గనైజర్లు అప్పులు కట్టాలని తమ పైన వత్తిడి తెస్తూ తమని భయాందోళనకు గురి చేస్తున్నారని రైతులు కలెక్టర్ కు తమ గోడు చెప్పుకున్నారు. రైతుల సమస్యలు విన్న కలెక్టర్ దివాకర టి ఎస్ నష్టపోయిన ప్రతి ఒక్క రైతు కు న్యాయం జరిగేలా చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ప్రతి రూపాయి రైతు ఖాతాకే చేరేలా చేస్తా అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టే వారి పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాయకులు మొడెం నాగరాజు, కుంజ మహేష్, పాయం రాంబాబు, నాగుల ప్రవీణ్, బోడెబోయిన సురేష్ వాజేడు, వెంకటాపురం మొక్కజొన్న రైతులు పాల్గొన్నారు.

# మూడుముళ్ళ బంధంతో ఒక్కటైన మూగ ప్రేమజంట

## -ఆంధ్రఅమ్మాయి, తెలంగాణ అబ్బాయి కులాంతర వివాహంతో ఆదర్శంగా నిలిచిన మూగజంట

గార్ల, మార్చి12 ప్రభాతవార్త:

ఇద్దరు వేర్వేరు రాష్ట్రాలకు చెంది పెదవి విప్పి మాట్లాడుకునే అదృష్టం కోల్పోయిన మూగవారైన మనసులు ఒక్కటైనాయి తల్లిదండ్రులను ఒప్పించి ఏడుఅడుగులు వేసుకునే ఏడేడు జన్మల అనుబంధం కోసం మూగ ప్రేమజంట మూడుముళ్ళ బంధంతో ఒక్కటై అందరికి ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే....ఆంధ్రరాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా కాట్రేనికోన మండలం బలుసుతిప్ప గ్రామానికి చెందిన కోప్పాడి సత్యనారాయణ రామోజి దంపతుల కూతురు బుజ్జి, తెలంగాణ రాష్ట్రం



మహబూబాబాద్ జిల్లా గార్లమండల కేంద్రానికి చెందిన సంగు నాగేంద్రపవన్ కుమార్ ఉమావతి దంపతుల కుమారుడు అశ్వనిసాయి ఇద్దరు కూడ పుట్టుకమూగవారే. సెల్‌ఫోన్‌లోని వారివారి మూగచెవిటి గ్రూపుల ద్వారా పరిచయమై ఇరువురు తల్లిదండ్రులను ఒప్పించగా బుధవారం గార్లమండల కేంద్రంలోని వర్తక సంఘ భవన్‌లో సాంప్రదాయ పద్ధతిలో ఇద్దరికి వివాహం జరిపించారు. ఈకార్యక్రమంలో మండల, జిల్లా పరిధి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, వివిధ జిల్లాలలోని మూగ యువతి, యువకులు హాజరై మూగ నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.